



Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 02 | సంచిక : 14 | శనివారం 08 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## అమిత్ షా సమాధానం ఇవ్వాలి

- రామమందిర విరాళాల చోరీపై చర్చ జరపాలి
- ప్రధాని, హోంమంత్రులు సభకు ఎందుకు హాజరవడం లేదు?
- నినాదాలతో హోరెత్తిన పార్లమెంట్ జోరు వర్షంలో ప్రతిపక్షాల ఆందోళన




న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

బ్యూరోవిద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు చేసిన క్రూరమైన దాడికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని, అయోధ్య రామమందిరంలో విరాళాల చోరీపై ఉభయ సభల్లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్షాలు జోరు వర్షంలో తమ ఆందోళనను కొనసాగించాయి. ఆందోళన చేస్తున్న సమయంలో భారీగా వర్షం పడుతున్నా ?ఎంపీలు వెనక్కి తగ్గలేదు. వర్షంలో ?తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొడుగులు, ప్లకార్డులు పట్టుకుని, పార్లమెంట్ మకర ద్వారం ముందు నిరసన తెలిపారు. 'చందా చోర్, గద్దె చోడ్', 'అమిత్ షా జవాబ్ దో', ' చందా చోర్ కహాన్ మిలేంగే, బీజేపీ కే దఫ్తర్ మే' వంటి నినాదాలు ఎంపీలు హోరెత్తించారు. "అమిత్ షా జవాబ్ దో" అంటూ భారీ బ్యానర్‌ను ప్రదర్శించిన ప్రతిపక్ష ఎంపీలు, జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో విద్యార్థులపై జరిగిన దాడికి కేంద్ర హోంమంత్రి సమాధానం ఇవ్వాలని, ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా కనబడడం లేదని, పార్లమెంట్ సమావేశాలకు ఎందుకు హాజరు కావడం

- మిగతా 3లో..

## నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

- చార్జ్‌షీట్‌లో సీబీఐ స్పష్టం
- 20 వేల పేజీల ఆధారాలు
- ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించినట్టు వెల్లడి
- ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలున్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు




న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

నీట్ యూజీ పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనంటూ న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేసిన సుదీర్ఘ పోరాటం విజయాన్ని సాధించింది. ఎట్టకేలకు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే 2026 నీట్ యూజీ పేపర్ ఎలా లీకైందన్న అంశంపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 94 పేజీలతో సీబీఐ ఓ నివేదికను తయారు చేసింది. సీబీఐ ఛార్జ్‌షీట్ వివరాల ప్రకారం ... ముగ్గురు సబ్జెక్టు నిపుణులు ప్రశ్నలను కంఠస్థం చేసి, చిట్టాల మీద రాసుకుని, బుక్స్‌లో సంబంధిత పేరాగ్రాఫ్‌లను మార్క్ చేసి మరీ పేపర్ లీకేజీకి పాల్పడ్డారు.

**క్వశ్చన్ పేపర్ల తయారీ బృందంలో ఆ ముగ్గురు ....**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సంబంధించిన బృందంలోని ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే బృందంలో ఆ ముగ్గురూ ఉన్నారనీ, పీవీ కులకర్ణి, మనీశ్ మాంధారే, మనీషా హవల్దార్.. అనే ముగ్గురు నీట్ యూజీ పేపర్ లీకేజీకి కారణమని ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిపింది. కెమిస్ట్రీ సబ్జెక్టులో కులకర్ణి నిపుణుడు. వృక్ష శాస్త్రంలో మాంధారే, భౌతిక శాస్త్రంలో హవల్దార్ నిపుణులు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు మొత్తం

- మిగతా 2లో..



## ప్రశాంత్ కిశోర్‌తో సునేత్ర పవార్ భేటీ..

- బీజేపీ సీరియస్ వార్నింగ్!
- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు



## బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

- జెన్-జీ నిరసనకారులు దేశ వ్యతిరేకులు కారని చెప్పిన భగవత్
- భగవత్ మాటలను బీజేపీ నేతలు పాటించాలని అభిజిత్ దీప్కే సూచన
- బీజేపీ నేతల పాత వ్యాఖ్యలను గుర్తు చేసిన అభిజీత్ దీప్కే
- ఇది సంఘ్ పరివార్‌లోని విభేదాలకు సంకేతమని వ్యాఖ్య

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## గూడివ్వలేని మోడీ

- మురికివాడలపై నిర్లక్ష్యం
- ఈ స్కీంలో కట్టిన ఇండ్లలో 70శాతం ఖాళీఊ
- మౌలిక సౌకర్యాలు కల్పించకుండా తాత్సారం
- రాష్ట్రానికి అరకొర ఇండ్ల కేటాయింపు వాటిలోనూ రూ.2,389.43 కోట్ల
- బకాయిలు పేదలపై చిన్నచూపు

సొంతిల్లు సామాన్యుడి హక్కు...స్వప్నం. దాన్ని నెరవేర్చాల్సిన కనీస బాధ్యత పాలకులది. పరిశ్రమలు, పెట్టుబడుల పేరుతో వేల ఎకరాలను ప్రభుత్వాలు కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతుండటాన్ని చూస్తూనే ఉన్నాం. కానీ సామాన్యుడు 30 గజాల జాగా కోసం 'భూపోరాటం' చేస్తే, వారిపై పోలీసుల ఉక్కుపాదం, ప్రభుత్వాల దుర్నీతిని గమనిస్తూనే ఉన్నాం. 2014కు ముందు దేశంలోని పేదలందరికీ పక్కా ఇండ్లు కట్టించి ఇస్తామనే హామీతో ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. ఏకధాటిన 13 ఏండ్లుగా దేశాన్ని పాలిస్తున్నారు. మరి పక్కా ఇండ్లు ఏమయ్యాయి? అని అడిగితే లక్షల్లో అంకెలు చెప్తూ...అదిగో చాలా చేస్తున్నాం అనే 'మాయ'ను ప్రచారంచస్తున్నారు. ఓసారి ఆ అంకెల గోల్‌మాల్‌ను పరిశీలిస్తే, విస్తుపోయే వాస్తవాలు వెల్లడవుతున్నాయి..



న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

'అందిరికీ ఇల్లు' నినాదంతో కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణం-పట్టణం-పీఎమ్ఏవై) పేరుతో వేర్వేరుగా రెండు స్కీంలను ప్రకటించింది. అప్పటి నుంచి ఈ ఏడాది జులై 13 వరకు దేశంలో 1 కోటి 27 లక్షలా 68 వేల ఇండ్లను మంజూరు చేసినట్టు కేంద్రం ప్రకటించింది. వీటిలో 1 కోటి 21 లక్షలా 03 వేల ఇండ్లు గ్రౌండ్ అయ్యాయనీ, వాటిలో 99 లక్షలా 07 ఇండ్లను లబ్దిదారులకు అప్ప గించామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ లెక్కల ప్రకారమే ఏడాదికి దాదాపు 7.61 లక్షల ఇండ్లు దేశంలో కట్టినట్టు గణాంకాల్లో పేర్కొన్నారు. (వీటిలో 2014కు ముందు ప్రభుత్వాలు కేటాయించిన ఇండ్లు కూడా ఉన్నాయి). కానీ.. ఈ కట్టిన ఇండ్లలో 47శాతం ఇండ్లు ఖాళీగానే ఉన్నాయనే విషయం

- మిగతా 2లో..



## ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ సభకు లైన్ క్లియర్..

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించతలపెట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' సదస్సుకు ఏర్పడిన ఆటంకాలు తొలగి పోయాయి. సభా వేదిక అయిన కేపీ గ్రౌండ్‌కు గతంలో ఇచ్చిన అనుమతిని రద్దు చేసి తీవ్ర ఉత్కంఠకు కారణమైన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. గురువారం అర్ధరాత్రి వెనక్కి తగ్గింది. కొన్ని షరతులతో సభ నిర్వహణకు మళ్లీ అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించింది.

విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న పేపర్ లీకేజీలు, నిరుద్యోగం వంటి సమస్యలపై ఆగస్టు 8న ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ ముఖాముఖి నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. అయితే, కేపీ కాలేజ్ మైదానాన్ని కేవలం క్రీడలు, విద్యా సంబంధిత కార్యక్రమాలకే వాడాలన్న అలహాబాద్ హైకోర్టు పాత ఆదేశాలను, వర్షం కారణంగా

- మిగతా 2లో..

## బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం..

- ప్రకటించిన సీఎం చంద్రబాబు
- బీసీల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడి
- ఇప్పటికే చట్టం ముసాయిదా సిద్ధమైందని చీరాలలో ప్రకటించిన ముఖ్యమంత్రి
- బీసీ వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు స్పష్టీకరణ
- చేనేత దినోత్సవం సందర్భంగా 'నేతన్న సేవలో' పథకం కింద రూ.179 కోట్లు విడుదల
- ఆర్థిక కష్టాలున్నా అభివృద్ధి, సంక్షేమంలో రాజీ పడబోమని చంద్రబాబు స్పష్టం




అమరావతి -సూర్య వాస్తవం

రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీల) సంక్షేమం, సంరక్షణే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, వారి ప్రయో జనాలను కాపాడేందుకు త్వరలోనే ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటికే 'బీసీ సంరక్షణ చట్టం' ముసాయిదా సిద్ధమైందని ఆయన వెల్లడించారు. శుక్రవారం బాపట్ల జిల్లా చీరాలలో 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు

- మిగతా 2లో..



## ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట

- లీకేజీలను అరికట్టేలా శాఖల మధ్య మరింత సమన్వయం
- ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ

3లో

# ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ..

**- బీజేపీ సీరియస్ వార్నింగ్!**
**- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్**
**- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు**
**- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక**
**- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు**

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత్రి సునేత్ర పవార్ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ స్పందించింది. కూటమిలో అనుమానాలకు, విభేదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడవద్దని మిత్రపక్షమైన ఎన్సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. ముంబైలోని సునేత్ర పవార్ అధికారిక నివాసం 'దేవగిరి'లో గురువారం ఈ భేటీ జరిగింది. ఆమె కుమారుడు, ఎన్సీపీ నేత పార్థ్ పవార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గంటల తరబడి సాగిన ఈ చర్చల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై మంతనాలు జరిపినట్లు ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో తన భర్త, మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సునేత్ర పవార్, ప్రశాంత్ కిశోర్‌తో భేటీ కావడం ఇది రెండోసారి. ఈ భేటీపై మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ బవాన్‌కులే స్పందించారు. "కూటమిలో చీలికలు తెచ్చే ఎలాంటి చర్యలకు పూనుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ఇది ఎన్సీపీ అంతర్గత వ్యవహారమే అయినప్పటికీ, మహాయుతిలోని భాగస్వామ్య పక్షాలన్నీ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని, మిత్రపక్షాలను ఇబ్బంది పెట్టే పనులు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం గమనార్హం. గత మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న బంకిపూర్ నియోజకవర్గంలో ప్రశాంత్ కిశోర్ గెలుపొందిన నేపథ్యంలో, ఈ భేటీకి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపైనే చర్చించినట్లు ఎన్సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

**- జెన్-జీ నిరసనకారులు దేశ వ్యతిరేకులు కారని చెప్పిన భగవత్**
**- భగవత్ మాటలను బీజేపీ నేతలు పాటించాలని అభిజిత్ దీప్కే సూచన**
**- బీజేపీ నేతల పాత వ్యాఖ్యలను గుర్తు చేసిన అభిజీత్ దీప్కే**
**- ఇది సంఘ్ పరివార్‌లోని విభేదాలకు సంకేతమని వ్యాఖ్య**

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) మధ్య సమన్వయం లోపించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. జెన్-జీ యువతపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ముంబైలో జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంగా దీప్కే ప్రస్తావించారు. "నిరసనలు తెలుపుతున్న జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదు, వారి ఆందోళనల్లో నిజాయతీ ఉంది, వారికి నిరసన తెలిపే హక్కు ఉంది" అని మోహన్ భగవత్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీకి మార్గదర్శిగా ఉన్న భగవత్ మాటలను ఆ పార్టీ నాయకత్వం వినాలని హితవు పలికారు. గతంలో జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరిగినప్పుడు బీజేపీ నేత నితిన్ నబిన్ ఆందోళనకారులను 'వైరస్' అని, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఉగ్రవాదుల బీ టీమ్' అని వ్యాఖ్యానించిన విషయాన్ని అభిజిత్ దీప్కే గుర్తు చేశారు. వారి మార్గదర్శి మాటలనే బీజేపీ నేతలు ఖాతరు చేయకపోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ అంశంపై మోహన్ భగవత్ నేరుగా బీజేపీ నాయకత్వంతో మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భిన్నమైన వైఖరులు విస్తృత సంఘ్ పరివార్‌లో ఉన్న అంతర్గత విభేదాలను సూచిస్తున్నాయని అభిజిత్ దీప్కే పేర్కొన్నారు. తమ పార్టీ ఏ రాజకీయ భావజాలానికి కట్టుబడి ఉండదని, కేవలం దేశం, యువతకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బృందంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం..

(మొదటి పేజీ తరువాయి)

చేసిన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు వివరించారు. "బీసీలకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుంది. వారి సంక్షేమంతో పాటు, రక్షణ కల్పించేందుకు ఈ చట్టాన్ని రూపొం దిస్తున్నాం" అని ఆయన అన్నారు. కేవలం చట్టం మాత్రమే కాకుండా, వివిధ బీసీ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రెండేళ్లలో రూ.505 కోట్లు అందించామని, వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించామని గుర్తుచేశారు. అంతేకాకుండా, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు 3 కిలోవాట్లకు అదనంగా రూ.20 వేల సబ్సిడీ ఇస్తున్నా మని వివరించారు. రాష్ట్ర ప్రజలందరికీ రూ.2.5 లక్షల విలువైన యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు, జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని 71,536 అర్హులైన చేనేత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున, మొత్తం రూ.179 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేశారు. చేనేత వృత్తి భారతీయ సంస్కృతికి ప్రతీక అని, చేనేత కళాకారులకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమం-అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. గత పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నామని, పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అమరావతి నిర్మాణంతో రాష్ట్రానికి 'బ్రాండ్ ఇమేజ్' తీసుకువస్తుంటే, కొందరు 'గొడ్డలి జనరేషన్' కుట్రలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

(మొదటి పేజీ తరువాయి)

13 మంది నిందితులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఎన్టీఏ సెంటర్‌లో ప్రశ్నాపత్రాలను తయారు చేస్తున్న సమయంలో... ఈ ముగ్గురు నిందితులు ప్రశ్నలను కాపీ చేసి వాటిని చీటీలపై రాసుకున్నారనీ, కొన్ని ప్రశ్నలను ఎన్సీఈఆర్టీ బుక్స్‌లో ఉన్న పేరాగ్రాఫ్‌ల్లో మార్క్ చేసినట్టు సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా వివరించింది.

**డిజిటల్ వాడకుండా ...**

ఆ ముగ్గురు నిందితులకు ఎన్టీఏలో క్వశ్చన్ సెట్టింగ్, ట్రాన్స్‌లేషన్ సెక్షన్లకు యాక్సెస్ ఉందని సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా తెలిసింది. ఎన్టీఏ సెంటర్ నుంచి సేకరించిన సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు చేరేలా చేశారనీ, అయితే ఈ ప్రక్రియ డిజిటల్ విధానాలను వాడకుండా .. నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపింది. ఆర్థికంగా లాభపడేందుకు, ట్యూషన్ విద్యార్థుల్లో సక్సెస్ రేటును పెంచేందుకు నిందితులు ఇలా చేశారని సీబీఐ పేర్కొన్నది. ప్రయివేటు కోచింగ్ సెషన్స్ సందర్భాల్లో లీక్ చేసిన ప్రశ్నలను విద్యార్థులతో రాయించారని, వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించినట్టు కూడా సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో తెలిపింది. తేలికైన ప్రశ్నలను కంఠస్తం చేసి, ఆ తర్వాత తమ హోటల్ రూమ్‌లో వాటిని పేపర్‌పై రాసుకునేవారని ఛార్జ్‌షీట్‌లో సీబీఐ అధికారులు తెలిపారు.

**అనేక బ్యాంక్ అకౌంట్లు, లాకర్లు, డీమాట్ అకౌంట్లు సీజ్ ..!**

గత మే 12 వ తేదీన పేపర్ లీకేజీ కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 72 మంది ఆఫీసర్లతో బృందాలను ఏర్పాటు చేసింది. 8 మంది సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు కూడా సీబీఐ విచారణకు సహకరించారని తెలిపింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 92 ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. ఆ తనిఖీల్లో డిజిటల్, కమ్యూనికేషన్ డివైస్‌లు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆధారాలకు చెందిన ఫోరెన్సిక్ ఇమేజింగ్ జరిగినట్లు సీబీఐ వెల్లడించింది. మే 13వ తేదీన ఈ కేసులో తొలి నిందితుడిని అరెస్టు చేశారు. కోచింగ్ సెంటర్లకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. డబ్బు లావాదేవీల కోణంలోనూ కూడా దర్యాప్తు చేపట్టారు. అనేక బ్యాంక్ అకౌంట్లు, బ్యాంక్ లాకర్లు, డీమాట్ అకౌంట్లను సీజ్ చేసినట్లు సీబీఐ తన రిపోర్టులో పేర్కొన్నది.

**360 మంది సాక్షులు.. 13 మంది నిందితులు..**

ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించామన్నారు. ఎన్టీఏ కేంద్రం వద్ద చెకింగ్ కానీ ఫ్రిస్కింగ్ కానీ సమర్థవంతంగా లేవని తెలిపారు.

పీవీ కులకర్ణి ఈ కేసులో ఏ2 నిందితుడని, అతను మూడు సెట్ల ప్రశ్నాపత్రాలకు చెందిన ట్రాన్స్‌లేషన్ వర్క్ కూడా చేశారని తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో అతను 135 ప్రశ్నలను ట్రాన్స్‌లేట్ చేశాడని తన ఛార్జ్‌షీట్‌లో సీబీఐ పేర్కొన్నది. 13 మంది నిందితుల్లో ముగ్గురు ఎన్టీఏ సబ్జెక్ట్ నిపుణులు, కోచింగ్ వ్యక్తులు, మధ్యవర్తులు, లాభపడిన విద్యార్థులు ఉన్నారని తెలిపింది. ఎన్టీఏలో పనిచేస్తున్న కొందరు తమ అధికారాన్ని వాడుకుని రహస్య సమాచారాన్ని సేకరించినట్టు గుర్తించామన్నారు. ఈ కేసుతో లింకున్న సుమారు 20 వేల పేజీల ఆధారాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ సమర్పించింది. విచారణలో భాగంగా 360 మంది సాక్ష్యులను పేర్కొన్నది. ప్రస్తుతం 13 మంది నిందితులు జుడిషియల్ కస్టడీలోనే ఉన్నారు.

# గూడివ్వలేని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతమందికి తెలుసు? దానికి మోడీ సర్కార్ నిర్లక్ష్యమే కారణమనే విషయాన్ని 'గోడీ మీడియా' ప్రచారంలోకి తేకపోవడం గమనార్హం!

దేశంలోని అత్యంత నిరుపేదల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం చాలా చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నది. వారికి సొంతిళ్లు నిర్మించి ఇస్తున్నామని చెప్తుం ది. అది వాస్తవం కూడా. కాకపోతే ఆ ఇండ్లు ఎవరి కోసం కట్టారో ఇప్పటికీ అర్థంకాని పరిస్థి తులే ఉన్నాయి. రూ.లక్షల కోట్లు కుమ్మరించి, కాంట్రాక్టర్లను బతికించారే తప్ప, పేదలకు ఆ ఇండ్లు ఇవ్వలేదు. కొన్ని చోట్ల ఇచ్చినా, అక్కడ మనుషులు నివాసం ఉండే వాతావరణ పరిస్థి తులు, మౌలిక సౌకర్యాలు లేవు. ఇవేవీ అభూ తకల్పనలు కాదు. స్వయంగా పార్లమెంటరీ స్థాయి సంఘం చెప్పిన మాటలు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గుర్తించిన లోపాలు.

**70 శాతం ఇండ్లు ఖాళీ**

కేంద్ర ప్రభుత్వం మురికివాడల పునరాభివృద్ధి (ఐఎస్-ఎస్ఆర్) పథకం కింద దేశంలో 67,806 గృహాలను అత్యంత నిరుపే దల కోసం కట్టించినట్టు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ లోక్‌సభ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టాండింగ్ కమిటీకి తెలిపింది. వీటిలో 20,296 ఇండ్లలో పేదలు నివాసం ఉంటున్నారు. మిగిలిన 47,510 ఇండ్లు ఇప్పటికీ ఖాళీగానే ఉన్నాయి. అంటే దాదాపు 70 శాతం ఇండ్లు ఖాళీగా ఉన్నాయి. సామాన్యుల కోసం కట్టిన ఇండ్లలో 47 శాతం, అత్యంత పేదల కోసం కట్టిన ఇండ్లలో 70 శాతం ఖాళీగా ఎందుకు ఉన్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు మళ్లీ కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వ శాఖే పార్లమెంటరీ కమిటీకి కారణాలు తెలిపింది. ఆ గృహ నిర్మాణ సముదాయాల్లో తాగునీటి సౌకర్యం లేదనీ, రోడ్లు, డ్రయినేజీ లేవనీ, విద్యుత్, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పనులు పూర్తి చేయలేదని చెప్తూనే, అసలు లబ్దిదారులు అక్కడికి వెళ్లేం దుకు ఆసక్తి చూపట్లేదంటూ తప్పును తిరిగి ప్రజలపైకే నెట్టే ప్రయత్నం చేసింది. ఈ నిర్లక్ష్యా న్ని, తప్పిదాలను పార్లమెంటరీ స్టాండింగ్ కమి టీ, కాగ్ తీవ్రంగా ఆక్షేపించినా, కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు.

**ఏహెచ్‌పీలో 47 శాతం ఇండ్లు ఖాళీ**

అలాగే లోక్‌సభ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టాండింగ్ కమిటీ వెల్లడించిన వివరాల ప్రకారం అఫర్డబుల్ హౌసింగ్ ఇన్ పార్ట్‌నర్‌షిప్ (ఏహెచ్‌పీ) స్కీం కింద మరో 9.69 లక్షల ఇండ్లను నిర్మించారు. వాటిలో 5.10 లక్షల ఇండ్లలో పేదలు నివాసం ఉంటున్నారు. గడిచిన 13 ఏండ్లుగా అక్కడే మరో 4.60 లక్షల ఇండ్లు (47 శాతం) ఖాళీగా ఉన్నాయి. అసలు ఈ ప్రాజెక్టులు ఇంత ఘోరంగా విఫలం కావడానికి కారణాలు ఏంటని ఆరాతీస్తే, పేదల పట్ల పాలకు లకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమ వుతోంది. పీఎమ్ఏవై-యూ మార్గదర్శకాల ప్రకారం ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వాలే ఏర్పాటు చేయాలి. అనేక రాష్ట్రాలు దాన్ని పూర్తి చేయకపోవడంతో ఇండ్లు ఖాళీగా ఉన్నాయని కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ చెప్తుంది. ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే.

**నిధులివ్వని కేంద్రం**

ఏహెచ్‌పీ స్కీం కింద రాష్ట్రాలకు సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడుతున్నదని రాష్ట్ర ప్రభుత్వాలు గణాంకాల తో సహా వివరిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో మంజూరైన 1 కోటి 27 లక్షలా 68 వేల గృహ నిర్మాణాల కోసం రూ.8.96 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందని అంచనా వేశారు. దానిలో కేంద్ర ప్రభుత్వ వాటాగా శాంక్షన్ చేసిన సొమ్ము రూ.2.12 లక్షల కోట్లు. అది శాంక్షన్ మాత్రమే. కానీ రాష్ట్రాలకు ఇచ్చింది కేవలం రూ.1.81 లక్షల కోట్లు మాత్రమే. అంటే ఇంకా రాష్ట్రాలకు దాదాపు రూ. 91 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేంద్ర ప్రభు త్వం ఇన్ని కోట్లు వృధాగా ఖర్చు చేసిందనేది ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. ఇదీ గృహ నిర్మా ణంలో మోడీ సర్కార్ 13 ఏండ్లలో సాధించిన 'తిరోగతి'.

**'కాగ్' ఆక్షేపించినా...**

పాత గృహ పథకాల్లో ఖాళీగా ఉన్న ఇండ్ల ను పరిగణనలోకి తీసుకోకుండా కొత్త ప్రణా ళికలు రూపొందించడాన్ని 'కాగ్' తీవ్రంగా తప్పుపట్టింది. కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో నిర్మిస్తున్న ప్రతి పది ఇండ్లలో ఏడు ఖాళీగానే ఉంటున్నాయని ఆక్షేపించింది. కేవలం లెక్కల కోసం ఇండ్లను కట్టి వదిలేస్తున్నారే తప్ప, వాటిని ప్రజలకు అందచేయాలనే చిత్తశుద్ధి కనిపించట్లేదని కేంద్ర ప్రభుత్వానికి గట్టిగానే మొట్టికాయలు వేసినా, పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు లేవు.

**పార్లమెంటరీ కమిటీ చెప్పినా...**

కోట్ల రూపాయల ప్రజాధనంతో ఇండ్లు నిర్మించినా, వాటికి రోడ్లు, తాగునీరు, డ్రయి నేజీ, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపా యాలు లేకపోవడంతో లక్షలాది ఇండ్లు ఖాళీగా ఉండిపోవడం పీఎమ్ఏవై-అర్బన్‌లో అతిపెద్ద లోపమని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. ముఖ్యంగా ఐఎస్ఎస్ఆర్ కింద నిర్మించిన ప్రతి పది ఇండ్లలో ఏడు ఇండ్లు ఖాళీగా ఉండడం, నిర్మాణం పూర్తయిందని చెప్పడం మాత్రమే తప్ప, పథకం విజయానికి ప్రమాణం కాదని ఆక్షేపించింది.

**తెలంగాణలో...**

కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి అమల్లోకి తెచ్చిన పీఎమ్ఏవై (అర్బన్, రూరల్), ఐఎస్ఎస్ఆర్, ఏహెచ్‌పీ స్కీంల కింద తెలంగాణకు మంజూరు చేసిన మొత్తం ఇండ్లు కేవలం 3,89,372 మాత్రమే. వీటి నిర్మాణం కోసం రూ.37,941.09 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనిలో కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేసిన సొమ్ము రూ.6,552.38 కోట్లు. దానిలోంచి ఈ ఏడాది జులై 13 నాటికి విడుదల చేసిన నిధులు రూ.4,168.95 కోట్లు. అంటే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి ఇంకా రూ.2,389.43 కోట్లు రావల్సి ఉంది.

**అదో మాయాలోకం**

తెలంగాణలో కేంద్రం మంజూరు చేసిన ఇండ్లకు, గ్రౌండ్ అయిన వాటికి, పూర్తయిన నిర్మాణాలకు మధ్య భారీ అంతరమే ఉంది. కేంద్రం 3,89,372 మంజూరు చేస్తే, వాటిలో 2,73,453 ఇండ్లు గ్రౌండ్ అయ్యాయి. నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇండ్లు 2,29,673 మాత్రమే. అంటే మరో 1,59,699 ఇండ్లు 'మాయాలోకం'లోనే ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారుల ఎంపికలో నిర్లక్ష్యం వహించడం వల్లే నిధులు నిలిచాయని కేంద్రం కుంటిసాకులు చెప్తుండటం గమనార్హం.

**సీఎం విజ్ఞప్తి**

ప్రస్తుత పార్లమెంటు సమావేశాల సందర్భంగా సీఎం ఏ రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. పీఎమ్ఏవై (గ్రామీణం) 2.0 కింద రాష్ట్రానికి 11,56,915 ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పొరుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం 19,67,971 గృహాలను శాంక్షన్ చేస్తే, తెలంగాణకు కేవలం 3,89,372 ఇండ్లు మాత్రమే మంజూరు చేశారనీ, వాటికి కూడా కేంద్రవాటా?నిధుల్ని సక్రమంగా విడుదల చేయట్లేదని చెప్పుకొచ్చారు. ఈ విజ్ఞప్తిపై కేంద్రం ఇప్పటికీ మౌనంగానే ఉంది.

**ఇండ్ల కేటాయింపులోనూ వివక్ష**

కేంద్ర ప్రభుత్వం ఇండ్ల కేటాయింపు విష యంలోనూ రాష్ట్రాల పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నది. బీజేపీ, దానికి మద్దతు ఇస్తున్న పార్టీల ఏలు బడిలో ఉన్న రాష్ట్రా లకు ఎక్కువ ఇండ్లు, నిధులు కేటాయి స్తున్నది. ప్రతి పక్ష పార్టీలు అధికారం లో ఉన్న రాష్ట్రాల్లో కేటా యిం పులు, నిధుల విడుదల తక్కువగా ఉన్నాయి. కేంద్రం విడు దల చేసిన జాబితా లోని గణాంకాలు ఈ వివక్షను స్పష్టంగా చూపిస్తున్నాయి. ఉదాహరణకు కేంద్రంలోని మోడీ సర్కార్‌కు మద్దతు ఇస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 19,67,971 ఇండ్లు మంజూరు చేసి, 18,70,787 ఇండ్లు గ్రౌండ్ చేశారు. వాటిలో 11,38,126 ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేశారు. నిధుల విడుదల లో కూడా కేంద్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వా ల్సిన రూ.29,998.47 కోట్లలో రూ.24,072.2 కోట్లు విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్, మహా రాష్ట్ర, గుజరాత్, వంటి రాష్ట్రాలతో పోలిస్తే, ప్రతిపక్షపార్టీలు అధి కారంలో ఉన్న చోట్ల నిధుల విడుదల తక్కు వగా ఉంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో డబ్బు ఖర్చుచేసినట్టు కాగి తాల్లో చూపారే తప్ప, క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలు మాత్రం కనిపించట్లేదు. ఇదే విష యాన్ని కాగ్ సహా పార్లమెంటరీ కమిటీలు కూడా గుర్తించి, కేంద్రాన్ని మందలించాయి.

**రాష్ట్రాలకు కేంద్ర బకాయిలు**

దేశంలోని 20 రాష్ట్రాలు, 8 ఈశాన్య రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల్లో వివిధ పథకాల కింద పేదల పేరుతో గృహ నిర్మాణాలు చేపట్టారు. 1 కోటి 27 లక్షలా 28 వేల ఇండ్ల నిర్మాణం కోసం రూ.8.96 లక్షల కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా వేశారు. దానికోసం కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.2.12 లక్షల కోట్లు శాంక్షన్ చేసి, రూ.1.81 లక్షల కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేశారు. మంజూరైన సొమ్ములోంచి రాష్ట్రాలకు ఇంకా రూ. 91 వేల కోట్లు రావల్సి ఉంది.

# ప్రయాగ్‌రాజ్‌లో రాహుల్ గాంధీ సభకు లైన్ క్లియర్..

(మొదటి పేజీ తరువాయి)

మైదానంలో నీరు చేరిందన్న కారణాన్ని చూపుతూ కేపీ ట్రస్ట్ బుధవారం అక స్మాత్తుగా అనుమతిని రద్దు చేసింది. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా స్పందించాయి. రాహుల్ సభను అడ్డుకునేందుకే బీజేపీ ప్రభుత్వం పరిపాలన యంత్రాంగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపిం చాయి. వేదిక అనుమతి రద్దయినా, రాహుల్ గాంధీ ప్రయాగ్‌రాజ్ పర్యటన యథాతథంగా కొనసాగుతుందని ఏఐసీసీ, యూపీ కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది. కాంగ్రెస్ ఆరోపణలు, న్యాయపరమైన అంశాలపై చర్చించిన అనంతరం కేపీ ట్రస్ట్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. హైకోర్టు న్యాయవాదులతో సంప్రదించిన తర్వాత సభకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించినట్లు ట్రస్ట్ తాత్కాలిక అధ్యక్షుడు జితేంద్ర నాథ్ చౌదరి తెలిపారు. అయితే, ఇందుకు రెండు ప్రధాన షరతులు విధించారు.

మొదటిది, కార్యక్రమం వల్ల కాలేజీలోని తరగతులకు ఎలాంటి ఆటంకం కలగకూడదని, రెండవది, ప్రయాగ్‌రాజ్ జిల్లా మేజిస్ట్రేట్ (డీఎం) నుంచి తప్పనిసరిగా చట్టబద్ధమైన అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే




ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే. 25 ఏళ్ల లోపు వయసున్న తరం దేశ భవిష్యత్తును నిర్ణయించేవారు అనే అవగాహన పెరిగింది. దీంతో ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కూడా జెన్‌జీ కోసం పాకులాడుతుందన్న వార్తలు వస్తున్నాయి. అందుకే యువత వైపు దృష్టి పెట్టిందని చర్చలు జరుగుతున్నాయి. ముంబైలోని నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో జరుగుతున్న ఒక యువ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొనడం ఈ చర్చను మరింత పెంచింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది ఐఐఎంయూఎన్ (ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైట్ నేషన్స్). రిషభ్ షా స్థాపించిన ఈ సంస్థ 15 ఏళ్లుగా యువతలో నాయకత్వం, భారతీయ దృక్పథం, ప్రపంచ సమస్యలపై చర్చలు ప్రోత్సహిస్తోంది.

ప్రతీ సంవత్సరం యూత్ కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థ ఈసారి 100కు పైగా ప్రధాన పట్టణాల నుంచి 15 నుంచి 19 ఏళ్ల వయసున్న వేలాది మంది విద్యార్థులను ఎంపిక చేసింది. నాలుగు రోజుల కార్యక్రమంలో వసతి సౌకర్యాలతో శిక్షణ, చర్చలు జరుగుతాయి. చివరి రోజు మోహన్ భగవత్ జెన్‌జీపై ప్రసంగించి, సంభాషణ జరపడం ప్రత్యేకం. భారత్ భవిష్యత్‌గా పిలిచే యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నిరుద్యోగం, విద్యారంగంలో విపరీతమైన ఖర్చులు, ప్రభుత్వ సంస్థలపై నమ్మకం తగ్గడం వంటి అంశాలు యువతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావడానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక భారీ కార్యాచరణ చేపట్టింది. క్యాబోల్తీ పబ్లిక్‌పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీజేపీ తన భవిష్యత్ ప్రణాళికలను, జాతీయ కార్యవర్గాన్ని వెల్లడించింది. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో యువతతో మమేకమవ్వడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని సంస్థ స్పష్టం చేసింది. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు, పార్లమెంటు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ ప్రచారం నాలుగు అంశాంపై దృష్టి పెట్టింది. దేశంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగాలు లభించకపోవడం అతి పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్‌లలో ఫీజులు ఆకాశాన్ని తాకుతున్నాయి. విద్య అనేది ప్రాథమిక హక్కు అయినప్పటికీ, అది నేడు ఒక వ్యాపారంగా మారి విద్యార్థులపై అప్పుల భారాన్ని మోపుతోందని సీజేపీ ఆరోపించింది. న్యాయవ్యవస్థలో సామాన్యులకు జరుగుతున్న జాప్యం, మీడియా సంస్థలు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల గొంతుకను వినిపించకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందని దీప్కే పేర్కొన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన, ఈ20 ఇంధన విధానం, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి యువతకు అవగాహన కల్పించడం. వచ్చే నెల నుంచి క్యా బోల్తీ పబ్లిక్ ప్రచారం దేశవ్యాప్తంగా ప్రారంభంకానుంది. సీజేపీ బృందం దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి యువతతో నేరుగా సంభాషిస్తుంది. వారి ఫిర్యాదులు, అంచనాలు, వారు ఎలాంటి రాజకీయాన్ని కోరుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ పర్యటనలు దోహదపడతాయి. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ద్వారా ఎవరైనా ఉచితంగా సీజేపీలో సభ్యులుగా చేరవచ్చు. అయితే సభ్యత్వం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఇది పూర్తిగా ఉచితమని సీజేపీ స్పష్టం చేసింది. ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించడానికి13 మంది సభ్యులతో కూడిన తొలి జాతీయ కార్యవర్గాన్ని సీజేపీ ప్రకటించింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో-కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ ను నియమించారు. ఈ బృందం గతంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో ఈ నిరసనలే మలుపుగా మారాయని దీప్కే గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ప్రజల గొంతుకను వినిపిస్తూ పాలకులను నిలదీస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీజేపీ తనను తాను ఒక రాజకీయ పార్టీగా పిలుచుకున్నప్పటికీ, అది ఎన్నికల బరిలోకి దిగే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక పబ్లిక్ ప్రెజర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగనుంది. దేశానికి మరో రాజకీయ పార్టీ కంటే నిరంతరం ప్రజల తరపున పోరాడే ఒక ప్రజా ఉద్యమం అవసరమని అభిజీత్ దీప్కే అభిప్రాయపడ్డారు. " మనం ఎవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నామో, కాలక్రమేణా మనం కూడా అలాగే మారిపోకుండా ఉండటమే మన ముందు ఉన్న అతి పెద్ద సవాల్" అని దీప్కే తన సహచరులకు హితబోధ చేశారు. మరో వైపు జెన్-జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధ్యక్షుడు మోహన్ భగవత్ పాల్గొన్నారు. 'భారతీయ విధానంలో ప్రపంచాన్ని ఏకం చేయడంలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జెన్-జీ మనవాళ్లేనని, వారు నిరసనలు చేస్తుంటే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఆందోళనలు చేసినంత మాత్రాన వారు దేశద్రోహులు కాదని, మన భవితని భగవత్ ఉద్ఘాటించారు. "ఒకవేళ జెన్- జీ ఆందోళన చేస్తే వారు ఖచ్చితంగా దేశ ద్రోహులు కాదు.. వాళ్లు మన వాళ్లే.. దేశానికి భవిత" అని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. అయితే, యువత ఆందోళనలు చేయొద్దని తాను చెప్పడం లేదని, ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేయడానికి నిర్దిష్టమైన మార్గాలు ఉంటాయని ఆయన తెలిపారు. "ప్రస్తుత తరంతో పోల్చితే జెన్- జీ, జెన్- అల్ఫా అత్యంత నిజాయితీ ఉన్నవారిని భావిస్తున్నాను.. దేశభక్తి, సేవాభావాలకు సంబంధించిన పిలుపులకు వారు ఎంతో హృదయపూర్వకంగా స్పందిస్తారు" అని చెప్పారు. "నన్ను గుడ్డిగా నమ్మమంటే.. నేను జెన్ జీను నమ్ముతాను" అని వారికి తన మద్దతును ప్రకటిస్తూ భగవత్ అన్నారు.

# అమిత్ షా సమాధానం ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)
లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కేంద్ర హోం మంత్రి, ప్రధాని మోడీ సభకు హాజరుకాకపోవడంపై ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. జులై 20న ఢిల్లీలో నీట్ యూజీ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా నిరసనలు తెలిపిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) బలగాలు లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్, వాటర్ కెనాన్లు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. హోం శాఖ పరిధిలోని పోలీసుల చర్యలపై అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. అయితే ఆ రోజు నుంచి అమిత్ షా పార్లమెంట్ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ ఉభయ సభలకు హాజరుకావడం లేదు.

### లోక్‌సభలో ఎంఎస్ఎంఈ సవరణ బిల్లు ఆమోదం

మహాత్మా గాంధీ దార్శనిక నాయకత్వంలో 1942 ఆగస్టు 9న ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం 84వ వార్షికోత్సవాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గుర్తుచేసుకోవడంతో లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు చేసిన క్రూరమైన దాడికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని, అయోధ్య రామమందిరంలో విరాళాల చోరీపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. దీంతో సభ ప్రారంభమైన నిమిషాల్లోనే మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. అనంతరం ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు తమ ఆందోళన మధ్య కేంద్రమంత్రి జీతన్ రామ్ మాంఝీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు. 2006 చట్టం స్థానంలో వచ్చిన ఈ బిల్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉచిత, స్వచ్ఛంద నమోదు కోసం ఒక జాతీయ డిజిటల్ వేదికను నోటిఫై చేయడానికి వీలు కల్పిస్తుంది. ఎంఎస్ఎంఈల నుంచి వస్తువులు, సేవలను సేకరించడానికి సంబంధించిన ఇన్వాయిస్ సెటిల్మెంట్లను ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (టీఆర్ఈడీఎస్) ద్వారా నిర్వహించాలని అన్ని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను (సీపీఎస్ఈఎస్) తప్పనిసరి చేస్తుంది. ఈ బిల్లును ఎటువంటి చర్చ లేకుండా నిమిషాల్లోనే మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు.

### కేంద్ర హోంమంత్రి ఒక ప్రకటన విడుదల చేయాలి : ఖర్గే

రాజ్యసభలోనూ ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. చైర్మెన్ సిపి రాధాకృష్ణన్ సభా కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ జులై 20న నిరసనకారుల మీద పోలీసుల చర్యపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక ప్రకటన విడుదల చేయాలన్న తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. "ఆయన (కేంద్ర హోం మంత్రి అమిత్ షా) పార్లమెంటుకు రావడానికి భయపడుతున్నారని నేను అనుకుంటున్నాను. ఆయన ఏదో కారణంతో రావడం లేదు. ఆయన రావాలి, సమాధానం చెప్పాలి, ఒక ప్రకటన చేయాలి. అందులో అంత పెద్ద విషయం ఏముంది? ఏదైనా తప్పు జరిగితే, బాధ్యత తీసుకోవాలి" అని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు.

### కాంగ్రెస్ విప్ జారీ

వివాదాస్పద ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా తమ పార్టీకి చెందిన ఉభయ సభల ఎంపీలకు కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై ప్రభుత్వం చర్చ చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజ్యసభ, లోక్‌సభ రెండింటిలోనూ కాంగ్రెస్ ఎంపీలు తప్పనిసరిగా హాజరు కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆగస్టు 10, 11, 12 తేదీల్లో తమ తమ సభల్లో తప్పనిసరిగా హాజరు కావాలని పార్లమెంటు సభ్యులను కోరింది. ఈ మేరకు రాజ్యసభలోని కాంగ్రెస్ చీఫ్ విప్ జైరామ్ రమేశ్ విప్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆ మూడు రోజుల్లో రాజ్యసభలో చాలా ముఖ్యమైన అంశాలను చర్చకు తీసుకోనున్నట్టు జైరామ్ రమేశ్ తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి సభ వాయిదా పడే వరకు తప్పనిసరిగా సభలో సభ్యులు ఉండాలని, పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించాలని కోరారు. మరోవైపు, లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యులకూ పార్టీ ఇదే విధమైన విప్ జారీ చేసింది. ఆ మూడు రోజుల పాటు కాంగ్రెస్ ఎంపీలంతా తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొంది.

# ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట

**- లీకేజీలను అరికట్టేలా శాఖల మధ్య మరింత సమన్వయం**

**- ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ**

హైదరాబాద్- సూర్య వాస్తవం

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఖజానాకు జీఎస్టీ రాబడులను పెంచుకో వడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని వినియోగించడం, తద్వారా పటిష్టమైన ప్రణాళికను రూపొందించడంపై ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి విస్తృతం చర్చలు జరిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడంపై ఈ సందర్భంగా వారు చర్చించారు. ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై అరవింద్ సుబ్రమణియన్‌తో చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లే దిశగా జీఎస్టీ అధికారులకు ప్రత్యేక ఏఐ ఆధారిత సమాచారంతో ప్రక్రియను సులభతరం చేసే వ్యవస్థను తేనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియతో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సీఎం సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ను మెరుగు పరిచేలా టెక్నాలజీ వాడకం ఉంటోందని సుబ్రమణియన్ వివరించారు. ఏఐ టెక్నాలజీ వినియోగంతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట వేయొచ్చని కోరారు. ప్రధానంగా భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రెరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామాగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాలు వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ డేటాతోపాటు మీసేవా, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను సైతం సమీకృతం చేస్తే పరిపాలనలో ఉపయోగపడుతుందని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు కె రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వాణిజ్య పన్నుల శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలపై ఉద్యోగ సంఘాల ఫైట్

విశాఖపట్టణం- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లో గత కొంతకాలంగా మౌనంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు మళ్లీ ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నాయి. నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత సదుపాయాలు, పెండింగ్ బకాయిల పరిష్కారానికి సమయం ఇచ్చిన ఉద్యోగులు.. ఇప్పుడు తమ ప్రధాన డిమాండ్ల సాధనకు సమరశంఖం పూరిస్తున్నారు. 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు, మధ్యంతర భృతి ప్రకటన, నిలిచిపోయిన కరువు భత్యం బకాయిల విడుదలపై కాలయాపన జరుగుతోందంటూ ఏపీ ఎన్జీవో , ఏపీ జేఏసీ అమరావతి వంటి ప్రధాన సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. రెండేళ్లుగా నిశ్శబ్దంగా ఉన్నప్పటికీ, తమ ఆర్థిక, సర్వీసు హక్కుల సాధన కోసం ఇకపై ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఉద్యోగ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తుతున్న డిమాండ్లలో 12వ పీఆర్‌సీ చైర్మన్‌ను తక్షణమే నియమించడంతో పాటు వేతన వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు వీలుగా తక్షణ ఐఆర్‌ను ప్రకటించడం అత్యంత కీలకమైనవిగా మారాయి. వీటితో పాటు పాత పెన్షన్ విధానం అమలు లేదా సీపీఎస్, జీపీఎస్ వివాద పరిష్కారం, ఎంప్లాయీస్ హెల్త్ కార్డ్స్ బగ్గుమంటున్న లోపాలు, ఒప్పంద, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణ, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పెంపుదలలు ప్రధాన ప్రతిబంధకాలుగా ఉన్నాయి.

పొరుగు రాష్ట్రమైన తెలంగాణతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా తమ వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించిన వేళ, ఏపీలో స్పష్టమైన గడువు లేకపోవడం ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసహనాన్ని నింపుతోందిఈ నిరసనలపై ప్రభుత్వం తరఫున ప్రతిస్పందనలు వెలువడుతున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం దాదాపు 21 ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమావేశమై వారి 50కి పైగా డిమాండ్లను ఆలకించింది. పెండింగ్ బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని, పీఆర్‌సీ, ఐఆర్ విజ్ఞప్తులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, గత ప్రభుత్వం వదిలివెళ్లిన భారీ ఆర్థిక లోటు, రూ. వేల కోట్ల పెండింగ్ బిల్లుల భారం కారణంగా వెంటనే నిధులు కేటాయించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది. రాజకీయ సమీకరణాల పరంగా పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల పాత్ర అత్యంత నిర్ణయాత్మకమైనది.

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పీఆర్‌సీ అమల్లో జాప్యం, పోలీసు కేసుల నమోదు, పెండింగ్ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఉద్యోగ వర్గాలు కూటమి వైపు మొగ్గు చూపాయి. ప్రస్తుతం అదే ఉద్యోగులు మళ్లీ రోడ్డెక్కితే అది కూటమి ప్రభుత్వ రాజకీయ ఇమేజ్‌కు పెద్ద సవాలుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. అందుకే ప్రభుత్వం సామరస్యంగా ఇరువర్గాల మధ్య చర్చల ప్రక్రియను నిరంతరం కొనసాగించే ప్రయత్నం చేస్తోంది. ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ ఉద్యోగ సంఘాల నిరసనలను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తోంది.

ఎన్నికల ముందు ఉద్యోగులకు అసంఖ్యాక హామీలు ఇచ్చిన కూటమి నాయకులు, అధికారంలోకి వచ్చాక పీఆర్‌సీ, ఐఆర్ ఊసెత్తడం లేదు అని ఉద్యోగ సంఘాల డిమాండ్లకు మద్దతు ఇస్తూ, వారి నిరసనల ఆధారంగా రాజకీయాంశంగా మార్చేందుకు ప్రతిపక్షం వ్యూహరచన చేస్తోంది. సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉన్న 40 సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఆర్థిక శాఖ అధికారులను ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు కలిశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రావత్, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణతో ఈ సాయంత్రం సమావేశమయ్యారు. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఇంతవరకూ అమలుకాలేదని వారికి వివరించారు. సెప్టెంబర్ 30లోగా సీపీఎస్‌పై నిర్ణయం తీసుకుంటామని గతంలో చెప్పారని గుర్తు చేశాయి ఉద్యోగ సంఘాలు. డీఏల చెల్లింపునకు జీవోలు ఇచ్చినప్పటికీ ఇంతవరకూ అమలుకాలేదన్నారు. బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారనేదానిపై కూడా క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. డీఏ బకాయిలు చెల్లించకున్నా ఉద్యోగుల ఖాతాల నుంచి ఇన్‌కంట్యాక్స్ కట్ చేశారని ఆర్థికశాఖాధికారులకు ఉద్యోగులు తెలియజేశారు. పీఆర్సీ చర్చల్లో డీఏల ప్రస్తావన రాకున్నా రిటైర్మెంట్ సమయంలో ఇస్తామని జీవోలు ఇచ్చారని... డీఏ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాలని అధికారులను కోరారు. సమస్యలు పరిష్కారం కాకుంటే త్వరలోనే కలిసొచ్చే ఉద్యోగ సంఘాలతో కార్యాచరణ రూపొందిస్తామని అల్టిమేటం ఇచ్చారు. నెల రోజుల్లో సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని సూచించారుఏపీ ఉద్యోగ సంఘాల ఉద్యమం కేవలం ఒక సర్వీసు డిమాండ్ల పోరాటంగా కాకుండా రాష్ట్ర రాజకీయ స్థిరత్వాన్ని ప్రభావితం చేసే శక్తిగా రూపాంతరం చెందుతోంది. ఆర్థిక సంక్షోభం ఒకవైపు, ఉద్యోగుల ఆకాంక్షలు మరోవైపు ఉన్న తరుణంలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం వ్యూహాత్మకంగా త్వరితగతిన పీఆర్‌సీ కమిషన్‌ను ప్రకటించి, కొంతమేర ఐఆర్‌ను కేటాయించడం ద్వారా మాత్రమే ఈ ఆందోళనల జ్వాలలను చల్లార్చగలదన్నఅంచనాలు ఉన్నాయి. మరి ప్రభుత్వం ఏం చేయబోతోంది?

## రామగిరి ఎగవతాండాలో ఆకస్మిక తనిఖీ

**- డిప్యూటీ ఎంపీడీవో అశ్వత్థ నాయుడు**



**పామిడి - సూర్య వాస్తవం :** మండలంలోని రామగిరి ఎగువ తాండాలో శుక్రవారం డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థనాయుడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధానరోడ్లు, డ్రైనేజీకాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురికి నీరు నిలిచి ఉండడం, అందులో చెత్త పేరుకపోవడం లాంటి దుస్థితులను ఆయన గమనించడంతో సంబంధిత గ్రామపంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ప్రతిరోజు పారిశుద్య సిబ్బంది విధులను నిర్వహించాలని వీధులు డ్రైనేజీలు పరిశుభ్రముగా ఉంచాలన్నారు. తడి పొడి చెత్తను చెత్త కేంద్రానికి తరలించాలన్నారు. అలాగే వీధులలో ప్రతి ఇంట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, ఇంటి ముందు వలస ప్రాంతం చెత్తాచెదారం లేకుండా, నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. దీనివల్ల సీజన్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయిం చాలని ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీరి దీపాలు రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## మెగా డీఎస్సీ రిలే నిరాహార దీక్షను విజయవంతం చేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి నైరుతి రెడ్డి**



**పామిడి - సూర్య వాస్తవం :** గుంతకల్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు పార్టి ఇంచార్జ్ వై.వెంకటరామ రెడ్డి పిలుపుమేరకు వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ పై గుంతకల్ టౌన్ లో 4రోజుల పాటు నిరాహార దీక్షలు జరుగుతున్నాయి అందులో భాగంగా గుంతకల్లు పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరాహార దీక్షలు భాగంగా నేడు శనివారం పామిడి మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులందరూ కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు శ్రేణులు అందరూ విజయవంతం చేయవలసిందిగా జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు కార్యక్రమంలో పామిడి మండలడపట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని విద్యార్థి ,యువత రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్న ఉద్యమ బాటలో భాగంగా మన నియోజకవర్గంలో జరుగుతున్న రిలే దీక్షలకు సంఘీభావంగాలో పాల్గొన్న వలసిందిగా మనవి చేశారు. కాబట్టి ఈ కార్యక్రమానికి ఎంపీపీ జడ్పీటీసీ వైస్ ఎంపీపీ మాజీ మార్కెట్ యార్డ్ చెర్మన్ మాజీ మున్సిపల్ వైస్ చెర్మన్ లు ఎంపీటీసీ లు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచులు పామిడి టౌన్డమండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర జిల్లానియోజకవర్గ,టౌన్డమండల వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ సభ్యులు వార్డు గ్రామ పార్టి అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు.వార్డు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు మాజీ డీలర్లు వార్డు గ్రామ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను .

## ఘనంగా రవీంద్ర నాథ్ ఠాగూర్ 85వ వర్ధంతి

**గుత్తి - సూర్య వాస్తవం :**గుత్తి పట్టణంలో ని ఫుట్బా ల్ గ్రౌండ్లో రవీంద్ర నాథ్ ఠా గూర్ 85వ వర్ధంతి కార్య క్రమం పెన్షనర్ల అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబా,కోశా ధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ముందుగా



కోశా ధికారి జెన్నే కుల్లాయి బా బు,జాయింట్ సెక్రటరీ లక్ష్మి నారాయణ రెడ్డి రవీంద్ర నా ధ్ ఠాగూర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుల ర్పించారు.వక్తలు మాట్లాడు తూ ఈయన ప్రముఖ విశ్వ కవి,బహుముఖ ప్రజ్ఞాశాలి. 1913లో ఆయన రచించిన గీతాంజలి కావ్యా నికి ప్రతి ష్టాత్మక నోబెల్ బహుమతి లభించింది.ఈ గౌరవం పొందిన తొలి ఆషియా వాసిగా టాగోర్ చరిత్ర సృష్టించారు. భారత దేశపు జన గణ మ న బాంగ్లా దేశపు అమర సో నారా బంగ్లా జాతీయ గీతా లను ఆయనే రచించారు.వీ రికి ఇతర పేర్లు బానుసింహ వీరి పౌరసత్వం కూడా బ్రిటి ష్ ఇండియన్ వీరు వృత్తులు కవి నవలా రచయిత, నాటక రచయిత,స్వర కర్త, చిత్ర కారుడు,తత్వ వేత్త, సామాజిక సంస్కర్త, విద్యా వేత్త, భాషా వేత్త, వ్యాకరణ వేత్త.వీరు ఆగస్టు 07,1941 లో మర ణించారు. అని కోశా ధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేట్ ప్రెసి డెంట్ స్వర్ణాంబా, కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు, లక్ష్మినారాయణ రెడ్డి, గోవిందప్ప, గౌరవాధ్యక్షులు ఫక్రుద్దీ న్, చెన్నారెడ్డి,నారాయణ శెట్టి, దేవదాస్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తీరు.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుంది

- రిలే దీక్షల్లో నిరుద్యోగులు, విద్యార్థులు ఎక్కడ?
- వైసీపీపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర ఆగ్రహం
- 16 వేల మంది అభ్యర్థుల జీవితాలతో రాజకీయాలు చేయొద్దని హితవు
- వైసీపీ ఇదే తీరును కొనసాగిస్తే 11 సీట్లు కూడా ఉండవని హెచ్చరిక




**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం :** వైసీపీ నేతల తీరుపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుగా వైసీపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. శుక్రవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 53వ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలతో ఓపిగ్గా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు నిర్వహించిన 53 ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో 1,246 అర్జీలు స్వీకరించామని, వాటిలో 96 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ సమస్యలకు కూడా పరిష్కారం చూపుతున్నామని వెల్లడించారు.

**టిడ్కో ఇళ్లపై వైసీపీపై విమర్శలు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీల కారణంగానే టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. సుమారు 6 వేల మందికి ఇళ్ల నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చి, వాటిని పూర్తి చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు.

**డీఎస్సీపై ఆరోపణలు నిరాధారమని వ్యాఖ్య**

ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శించేందుకు ఏమీ లేక వైసీపీ నేతలు మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. డీఎస్సీ అక్రమాలపై ఆధారాలు చూపించాలని మంత్రి నారా లోకేష్ కోరినప్పటికీ, ఇప్పటివరకు ఎవరూ ఆధారాలతో ముందుకు రాలేదని పేర్కొన్నారు.ఢిల్లీలో విద్యార్థులు ఆందోళన చేస్తే.. ఇక్కడ వైసీపీ నాయకులు బయటకు వచ్చారని విమర్శించారు. వైసీపీ నిర్వహిస్తున్న రిలే దీక్షల్లో కనీసం పది మంది నిరుద్యోగులు, విద్యార్థులను చూపించాలని సవాల్ చేశారు. అక్కడ ఉన్నవారిలో రాజకీయ నిరుద్యోగులే ఎక్కువగా ఉన్నారని ఆయన ఆరోపించారు.16 వేల మంది జీవితాలతో ఆడుకోవద్దు డీఎస్సీ ద్వారా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న 16 వేల మంది అభ్యర్థుల జీవితాలను ఇబ్బందులకు గురిచేసే విధంగా రాజకీయాలు చేయవద్దని ఎమ్మెల్యే సూచించారు. వైసీపీ తీరుకు వ్యతిరేకంగా 16 వేల మంది కర్నూలులో నిరసన వ్యక్తం చేయనున్నారని తెలిపారు. వైసీపీ ఇదే విధంగా వ్యవహరిస్తే ప్రస్తుతం ఉన్న 11 ఎమ్మెల్యే సీట్లు కూడా నిలవవని దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

# విద్యార్థినులపై దాడి ఘటనపై నిజానిజాలు నిగ్గుతేల్చాలి

- మోడల్ స్కూల్‌లో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలలి డిమాండ్
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వైఎస్సార్సీపీ
- విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి
- విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి
- విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: మంజునాథ్ రెడ్డి డిమాండ్



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** విడపనకల్లు మోడల్ స్కూల్‌లో ఇటీవల ఇద్దరు విద్యార్థినులపై బ్లేడ్‌తో దాడి జరిగినట్లు వెలువడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి పూర్తి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి తెలిపారు. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థినులపై దాడి ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం రావడం ఆందోళన కలిగించే అంశమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠశాలల్లోనే భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను విచారించి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విచారణలో బాధ్యులు ఉన్నట్లు తేలితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంజునాథ్ రెడ్డి కోరారు. అవసరమైన పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

ఉరవకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. పలు విద్యాసంస్థల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఉపాధ్యాయుల కొరత, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, కంప్యూటర్లు, ప్రహరీ గోడలు తదితర సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. నియో జకవర్గంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించాలని కోరారు. అవసరమైన చోట నిధులు మంజూరు చేసి మౌలిక వసతులను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ఈ అంశాలపై తక్షణమే స్పందించాలని మంజునాథ్ రెడ్డి కోరారు. "విద్యార్థులకు సురక్షిత మైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించి ప్రతి విద్యార్థికి భరోసా కల్పించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఈజన విభాగ అధ్యక్షుడు శివగౌడ్, విద్యార్థి విభాగం నాయకులు అనిల్, పాల్తోరు, జయకృష్ణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న చేనేత రంగానికి

# శ్రీ సాయి నవనీతం అండ

- సొంతంగా మగ్గాలు ఏర్పాటు చేసి 30 కుటుంబాలకు ఉపాధి
- చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు
- ప్రభుత్వ సహకారం అందితే మరిన్ని కుటుంబాలకు ఉపాధి
- చేనేత కార్మికులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** కనుమరుగవుతున్న చేనేత పరిశ్రమకు అండగా నిలుస్తూ సుమారు 30 చేనేత కుటుంబాలకు నిరంతర ఉపాధి కల్పిస్తున్న శ్రీ సాయి నవనీతం హ్యాండ్లూమ్ ఆధ్వర్యంలో శుక్రవారం చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఉరవకొండ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి చేనేత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు శ్రీ సాయి నవనీతం హ్యాండ్లూమ్ నిర్వాహకులు గొరిగే సరస్వతి, గొరిగే రమేష్ ఉపాధి కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని కార్మికులు తెలిపారు.ప్రభుత్వాల నుంచి ఆశించిన స్థాయిలో సహాయ సహకారాలు అందక పోయినా సొంతంగా మగ్గాలను ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు పని కల్పించడం అభినందనీయ మన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అలాగే చేనేత కార్మికుల కోసం సహకార సొసైటీలను ఏర్పాటు చేసి, వారికి నిరంతర ఉపాధితో పాటు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శ్రీ సాయి నవనీతం హ్యాండ్లూమ్ నిర్వాహకులు గొరిగే సరస్వతి, గొరిగే రమేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సహాయ సహకారాలు లేకపోయినా సొంతంగా మగ్గాలను ఏర్పాటు చేసుకుని పలు వురు చేనేత కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. చేనేత రంగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తమలాంటి హ్యాండ్లూమ్ యూనిట్లకు ఆర్థిక సహాయం, రాయితీలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తే చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు మరిన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. తరతరాలుగా వస్తున్న చేనేత కళను, పరిశ్రమను కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు.

# గర్భిణులకు ఉచిత పౌష్టిక భోజనం



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసు పత్రి నందు గుంతకల్ ని యోజకవర్గం శాసనసభ్యు లు గుమ్మనూరు జయరాం తల్లి కీ.శే.శారదమ్మ, గుమ్మనూరు నారాయ ణస్వామి భార్య కీ.శే.త్రివేణి జ్ఞాపకార్థం,81 వ శుక్రవారం గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసు పత్రి నందు గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక భోజన కార్య క్రమం.ఈ రోజు శుక్రవారం 07-08-2026 వ తేది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీలలో ఉన్న నాయకులకు, కార్యకర్తల పాల్గొన్నారు.

# 17న కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నాను విజయవంతం చేద్దాం

## - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ నారాయణస్వామి



**పామిడి – సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలో ఎద్దులపల్లి సర్కిల్ అంబేద్కర్ కూడలిలో రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు జాఫర్ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి జిల్లా రైతు కార్యదర్శి మల్లికార్జున కేశవరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి సిపిఐ రహీం నాగరాజు కోదండరామిరెడ్డి ఇమాములు రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ, కార్మిక మహిళ యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 5వ తారీఖు వరకు ఉపజాత కార్యక్రమం నియోజకవర్గంలో కొనసాగించడం జరిగింది .అనంతరం సిపిఐ జిల్లాలో 7 వ తారీఖు సాయంత్రం 5 అంబేద్కర్ విగ్రహం దగ్గర బహిరంగ సభలో మాట్లాడి జాత ఆనంతరం రాత్రికి బస చేసి8 తేదీన ఉదయం 9 గంటలకు పామిడి నుండి గుత్తి కి బయలు దేరుతుంది. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి సహాయ కార్యదర్శి మల్లికార్జున మరియు ప్రజానాట్యమండలి బృందము పాల్గొనడం జరుగుతుంది .

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ 2016 నుండి నేటి వరకు రాగులుపాడు దగ్గర ఉపకారము ఏర్పాటు చేసి గుంతకల్లు, పామిడి మండలాల పొలాలకు సాగు నీరు, త్రాగు నీరు ఇవ్వాలని అనేక ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మధ్యనే గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జులై నాటికల్లా ఉపకాలవ పనులు ప్రారంభిస్తామని ,గుంతకల్ మునిసిపల్ కార్యాలయం ముందు 10 రోజులగ దీక్ష చేస్తున్న సందర్భంగా హామీ ఇచ్చి దీక్షను విరమింప చేయడం జరిగింది. కానీ నేటికీ పనులు ప్రారంభించలేదు .ఈ విషయం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని, ఇరిగేషన్ మినిస్టర్ నిమ్మల రామానాయుడు ని, జిల్లా కలెక్టర్ ని కూడా కలవడం జరిగింది.

రాగులుపాడు ఉపకాలవ పనులు ప్రారంభించమని అనేకమార్లు చెబుతున్నా కూడా ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వము నిమ్మకు నీరు వచ్చినట్టుగా ఉన్నరు. అందుకోసమే ఈ నెల 17వ తారీఖున అనంతపురం కలెక్టర్ కార్యాలయం దగ్గర వేలాది మందితో ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నాం . ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు ,కార్మికులు కర్షకులు, యువజన, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మరియు అదే విధంగా సెప్టెంబరు 1వ తారీకున చలో ఢిల్లీ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల మంది ఢిల్లీకి బయలుదేరడం జరుగుతుంది. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా దశలు వారిగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకి, ప్రభుత్వ అధికారులకు హెచ్చరించారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన





**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రామరావు గుత్తి టౌన్ బాలికల గురుకుల పాఠశాల, స్కూల్ విద్యార్థినులతో పాటు స్కూల్ టీచర్స్‌తో కలిసి విద్యార్థినులకు నూతన చట్టాలు, విద్యార్థినులు మహిళలపై సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వాటి బారిన పడకుండా ఎలా మసులు కో వాలి అని,పివోసిఎస్వో యాక్ట్ గురించి, సమాజంలో జరుగుతున్న సైబర్ నేర చరిత్ర గురించి,వాటి బారిన పడకుండా తీసుకొనవలసిన జాగ్రత్తల రోడ్డు ప్రమా దాల, రోడ్డు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి తెలియపరచి వాటి నివారణ మార్గాల గురించి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు వివరించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గుత్తి పోలీస్ స్టేషన్ వారి ద్వారా తెలియజేశారు.

# చినుకు చింత...!

- ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావం..
- అనంత జిల్లాపై వరుణుడి చిన్నచూపు!
- కానరాని చినుకు జాడ రైతన్న ఎదురుచూపులు..
- తీవ్ర వర్షభావంతో పంటలను కాపాడుకునేందుకు రైతన్న తిప్పలు
- 80 శాతం రాయితీతో విత్తనాలు పంపిణీ త్వరలో రైతుసేవా కేంద్రాల్లో నమోదు








**అనంతపురం అగ్రికల్చర్ – సూర్య వాస్తవం:** అసలే కరవు జిల్లా.. అందులోనూ ఈ ఏడాది ఎల్నినో ప్రభావం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. చినుకు జాడ లేకపోవడంతో పాటు గాలివేగం పెరగడం ఖరీఫ్ పంటలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వర్షాలను నమ్ముకుని సాగు చేసిన పంటలు వాడిపోతుండటంతో వాటిని కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు.జిల్లాలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో వ్యవసాయశాఖ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించింది. తక్కువ కాల వ్యవధిలో చేతికొచ్చే పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రానున్న రబీ సీజన్‌లోనూ వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణశాఖ శాస్త్రవేత్తల హెచ్చరికలు రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

### 80 శాతం రాయితీతో విత్తనాలు

ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీతో విత్తనాలను అందించేందుకు చర్యలు చేపట్టిందని జేడీఏ తెలిపారు. జిల్లాలో సుమారు 2 లక్షల హెక్టార్లకు అవసరమైన 40,439 క్వింటాళ్ల వివిధ రకాల విత్తనాలను కేటాయించినట్లు పేర్కొన్నారు.కొర్రలు: క్వింటా పూర్తి ధర రూ.6,000 కాగా, ప్రభుత్వం రూ.4,800 రాయితీ ఇస్తుంది. రైతు వాటాగా రూ.1,200 చెల్లించాలి. ఉలవలు: క్వింటా ధర రూ.7,400 కాగా, ప్రభుత్వం రూ.5,920 రాయితీ ఇస్తుంది. రైతు వాటా రూ.1,480. అలసంద: క్వింటా ధర రూ.12,200 కాగా, ప్రభుత్వం రూ.9,760 రాయితీ ఇస్తుంది. రైతు వాటా రూ.2,440 చెల్లించాల్సి ఉంటుంది.విత్తనాలు అవసరమైన రైతుల పేర్ల నమోదు ప్రక్రియను త్వరలో రైతుసేవా కేంద్రాల్లో ప్రారంభిస్తామని జేడీఏ తెలిపారు.

### 19 మండలాల్లో లోటు వర్షపాతం

జిల్లాలో ప్రస్తుతం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34.4 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి. వర్షపాతం పరిస్థితులను పరిశీలిస్తే 7 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదుకాగా,19 మండలాల్లో లోటు వర్షపాతం,మరో 3 మండలాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. జూన్‌లో సాధారణం కంటే 11.8 శాతం అధికంగా వర్షపాతం నమోదైనప్పటికీ.. జూలైలో 71 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఆగస్టులోనూ ఇప్పటి వరకు 17.3 శాతం తక్కువ వర్షపాతం నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

### ఖరీఫ్ సాగు 40 శాతానికే పరిమితం

జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు లక్ష్యం 3,43,394 హెక్టార్లు. అయితే ఇప్పటివరకు కేవలం 1,39,017 హెక్టార్లలోనే వివిధ రకాల పంటలు సాగయ్యాయి. అంటే సాధారణ సాగు లక్ష్యంలో సుమారు 40 శాతం మాత్రమే సాగు జరిగింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం, భూమిలో తేమ తగ్గిపోవడం, గాలివేగం పెరగడం వంటి కారణాలతో రైతులు సాగు విషయంలో వెనుకంజ వేస్తున్నారు. ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడుకోవడం కూడా వారికి సవాల్‌గా మారింది.

### ప్రత్యామ్నాయ పంటలే దిక్కు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు నీటి లభ్యత, పంట కాలవ్యవధిని దృష్టిలో పెట్టుకుని తక్కువ కాలంలో చేతికొచ్చే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని వ్యవసాయశాఖ సూచిస్తోంది. రైతులకు అవసరమైన విత్తనాలను రాయితీపై అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని అధికారులు చర్యలు చేపడుతున్నారు. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్నకు.. ఈ ఏడాది ప్రత్యామ్నాయ పంటలే ఆశాకిరణంగా మారనున్నాయి.

# నేడు రిలే నిరాహారదీక్షకు రండి... విజయవంతం చేయండి






**గార్లదిన్నె – సూర్య వాస్తవం :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ చేపట్టాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, రాష్ట్ర వైయస్సార్సీపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలలో భాగంగా నేడు శనివారం మండల కేంద్రమైన గార్లదిన్నెలో నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ పిలుపుమేరకు రిత్విక్ నేతృత్వంలో రైతు విభాగ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షకు మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తదితరులు తప్పక హాజరై విజయవంతం చేయాలని వైసిపి మండల ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. నిరుద్యోగ భృతి 3,000 వెంటనే అమలు చేయాలని, డీఎస్సీలో దగాపడ్డ నిరుద్యోగులు, విద్యార్థి యువతీ యువకులు, ఫీజు రియంబర్స్మెంట్ కోసం తపన చెందే విద్యార్థి తల్లిదండ్రులు, రైతు రుణమాఫీ కావాలన్నా రైతులు, మాజీ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు వాలంటీర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, మత్స్యకారులు, కోఆప్షన్ నెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు నేడుశనివారం గార్లదిన్నెలోని వైఎస్సార్ సర్కిల్ లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై. నారాయణరెడ్డి, మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చీమల శ్రీనివాసులు,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ వి.షారోన్ కుమార్ సారథ్యం వహిస్తునట్లు ఆయన తెలిపారు.

# పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న పేదల బియ్యం

- పట్టించుకోని అధికారులు
- మాకు మేమే రాజులం, ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయంటున్న రేషన్ మాఫియా



**పామిడి – సూర్య వాస్తవం :** రాష్ట్రంలో లేన్ నినో ప్రభావం వల్ల సకాలంలో వర్షాలు రాక పంటలు పండక వర్షాలు కోసం యజ్ఞాలు పూజలు పురాణాలు భజనలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆకాశవైపు ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతుంటే పామిడి పట్టణంలో మాత్రం రేషన్ మాఫియా విచ్చలవిడిగా యదేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ప్రతినెల పేదలకందాల్సిన ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల బియ్యం మాత్రం పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని సమాచారం అందించిన ఇక్కడ పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. మాఫియాకి ఇక్కడ ప్రభుత్వ అధికారుల అండదండలు ఉన్నంత వరకు మేము సైతం అంటున్నా బియ్యం వ్యాపారస్తులు ఇక్కడ 15 రూపాయలతో కొనుగోలు చేసి వాటిని చిన్న బియ్యముగా తయారు చేసి పక్కరాష్ట్రంలో 45 నుండి 60 రూపాయల వరకు అమ్మి సొమ్ము పోగు చేసుకుంటున్నారు ఈ దందా గుత్తి మండలానికి చెందిన వ్యక్తులని, బియ్యం తరలిస్తున్న వాహనాన్ని ఆపితే వారిపై మాఫియా దౌర్జన్యాని కూడా వెనుకాడడం లేదని, ఎమ్మెల్యేను అడిగే ఈ వ్యాపారం సాగిస్తున్నామని మాకు ప్రజలకుగాని, అధికారులుకుగానీ పట్టుకుండే ధైర్యం ఎక్కడదని మమ్ములను ఎవరు ఏమి చేసుకోలేరని గాంఢ్రిస్తు న్నారని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పేదప్రజలకు ఇచ్చిన బియ్యాన్ని నీలువనా దోచేస్తున్నా అధికారులకు పక్క సమాచారం అందించిన చూసి చూడ నట్లు వ్యవహరిన్నారని ఆక్రోషం వ్యక్తపరు స్తున్నారు. అధికారులకు, నాయకులకు భారీగా ముడుపులు అందిస్తున్నామని అంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు. అందుకేనేమో బియ్యం మాఫియాపై చర్యలు తీసుకోలేక పోతున్నారు.పక్క సమాచారం అందిన చూసి చూడనట్లు అధికారులు వ్యవహరి స్తు న్నారని ప్రజలు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. జిల్లా అధికారులు ఈ మాఫియాపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## 9న ఉచిత మెగా మెడికల్ క్యాంపు




**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** ఈ నెల 9 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో ఉద్యోగులు, పెన్షనర్లు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఏపీ ఎన్‌జీఓఎస్ కడప జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రొద్దటూరు ఎన్‌జీఓ హోమ్‌లో ఆయన శుక్రవారం మాట్లాడుతూ స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఈ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో గుండె సంబంధిత, ఆర్థోపెడిక్, కంటి, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన వైద్యులు సేవలు అందించ నున్నారు. అలాగే షుగర్, రక్తపోటు తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని తెలిపారు. అదనంగా హోలిస్టిక్ వైద్యులు కూడా అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయ బడతాయని వివరించారు. వైద్యులు అందించే సూచనలు, సలహాలను పాటించి ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని బలపనూరు శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి టీ. శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి. పద్మనాభరావు, ప్రొద్దటూరు తాలూకా అధ్యక్షులు రామసుబ్బయ్య, కార్యదర్శి ప్రమీల, కోశాధికారి సదాశివయ్య, ఉపాధ్యక్షులు నాగార్జున, వరప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రభంజన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి నారాయణరాజు, మహిళా విభాగ సభ్యురాలు గంగాదేవి, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పీరయ్య, కార్యదర్శి ఓంకార్, మహేశ్వరయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్‌లో సుజాత నియామకం



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** కడప జిల్లా ప్రొద్దుటూరులోని సుందరచార్ల వీధిలో నివసిస్తున్న శ్రీమతి నగురూరు సుజాతను, 'ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫర్ ఎస్సీ, ఎస్టీ అండ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్, ఆంధ్రప్రదేశ్' వారి కడప జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా నామినేట్ చేస్తూ/నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆమెకు ఈ పదవికి సంబంధించిన బాధ్యతలు, విధులు అప్పగిం‍బడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి, సాధికారత, ప్రాతినిధ్యం కోసం ఆమె కృషి చేస్తారని ఆశిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని వివరించారు.

## యోగి వేమారెడ్డిని దర్శించుకున్న అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు..!

### - ఘనంగా వేమారెడ్డికి నివాళులు



**కదిరి – సూర్య వాస్తవం:** తెలుగు రాష్ట్ర మహా కవి, పితామహుడు ఎన్నో పద్యాలను రచించిన వేమన (వేమారెడ్డి)ని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్య క్షులు ఏ. అశోక్ కుమార్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు శుక్రవారం కదిరి నియోజక వర్గంలోని కటారు పల్లెలో వేమారెడ్డి గుడిని దర్శించుకున్నారు. అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కదిరి నియోజకవర్గంలోని వేమారెడ్డి స్వగ్రామంలోని కటారి పల్లెలో పర్యటించి వేమారెడ్డి చరిత్ర గురించి తెలుసు కున్నారు. ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత రెడ్డి సంఘం నాయ కులు జగన్మోహన్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని జరిపేందుకు నిర్ణయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఇంకా ఆ గ్రామంలో మెరుగైన సౌకర్యాలు కల్పించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రెడ్డి సంఘం నాయకులు మద్దా నారాయణరెడ్డి, అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి, బొమ్మ కొండారెడ్డి , గువ్వల వెంకట సుబ్బారెడ్డి, నారుపల్లె లక్ష్మీనారాయణ రెడ్డి, గువ్వల వీరారెడ్డి, టీ. నందవేమారెడ్డి ( కటారు పల్లె)నారు బోయిన పెద్ద సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొన్నమండ లక్షణ స్వామి వర్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శ్రీ పొన్నమండ లక్షణ స్వామి వర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి పి.తేజస్విని మాట్లాడుతూ.. శ్రీ పొన్నమండ లక్షణ స్వామి వర్మ జీవితం, సేవలు మరియు సమాజానికి ఆయన అందించిన విశిష్ట కృషిని స్మరించుకున్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, విద్యా ప్రగతి, సమాన అవకాశాల సాధన కోసం ఆయన చూపిన మార్గదర్శకత్వం ఆదర్శప్రాయమని అధికారులు పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, స్వాభిమానం మరియు విద్యాభివృద్ధి పెంపొందించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి పి.తేజస్విని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పొన్నమండ లక్షణ స్వామి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అగ్నివన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు ఎ. బలరాం, ట్రెజరర్ కె. గోపికృష్ణ, తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ జయరాం, పీలేరు మండల అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. ఇందుమతి, అన్నమయ్య జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు, సంఘ ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.





# మదనపల్లి చేనేతకు ప్రత్యేక బ్రాండ్ తీసుకొస్తాం!

- 'నేతన్న సేవలో' పథకం ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా
- అన్నమయ్య జిల్లాలో 3,869 మంది లబ్ధిదారులకు రూ.9.67 కోట్ల ఆర్థిక సాయం
- ఎమ్మెల్యే షాజహాన్ బాషా
- మదనపల్లి కలెక్టరేట్లో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ నిర్వహణ





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం చీరాలలో ప్రారంభించి, అర్హులైన చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష మరియు డిఆర్ఓ వెంకటేశు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ.. మదనపల్లి చేనేతకు ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావడం తమ హక్కు అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, మదనపల్లి చేనేతకు ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు ప్రకటించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత రంగ ప్రతినిధులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి ఈ అంశంపై ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పించే పట్టు వస్త్రాలను మదనపల్లి చేనేత కార్మికుల నుంచే కొనుగోలు చేసేలా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలు దాటిన అర్హులైన చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 పింఛన్, చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ చేనేత రంగ సంక్షేమానికి తోడ్పడుతోందని తెలిపారు. అలాగే సహకార సంఘాలకు ఆర్థిక చేయూత, హ్యాండ్లూమ్ పార్కులు, చేనేత మ్యూజియంల ఏర్పాటు వంటి కార్యక్రమాల ద్వారా చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేనేత కార్మికుల గృహ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. పోతబోలు ప్రాంతంలో సుమారు 1,250 ఇళ్లను అందించే కార్యక్రమం కొనసాగుతోందని, అదనంగా అందుబాటులో ఉన్న భూమిని ఉపయోగించి చేనేత కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు కృషి చేస్తామని తెలిపారు. కోళ్లపల్లె సచివాలయం సమీపంలోని అసంపూర్తిగా ఉన్న చేనేత భవన్‌ను పూర్తి చేసేందుకు రూ.15 లక్షలు సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ ద్వారా లేదా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయించి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత భవన్ పూర్తయిన తర్వాత చేనేత దినోత్సవం సహా చేనేతకు సంబంధించిన కార్యక్రమాలను అక్కడే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కాలనీలు, ప్రాంతాల్లో మగ్గాలు ఏర్పాటు చేసుకుని చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలపై సచివాలయాల ద్వారా సమగ్ర సర్వే నిర్వహించాలని అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి గృహ సదుపాయంతో పాటు అవసరమైన చేనేత పరికరాలు, టూల్‌కిట్లు అందించేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న రూ.25 వేల సహాయ కార్యక్రమంలో అర్హులైన పేద చేనేత కుటుంబాలు ఒక్కటి కూడా మిగిలిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాస్టర్ వీవర్లతో చేనేత కార్మికులకు ఉన్న సమస్యలను గుర్తించి, సంబంధిత వర్గాలతో చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, చేనేత నాయకులు సమన్వయంతో పనిచేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని కోరారు. మదనపల్లిలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయడం చేనేత రంగ అభివృద్ధికి ఎంతో అవసరమని గతంలో క్లస్టర్ కోసం ప్రతిపాదనలు చేసినప్పటికీ కొన్ని కారణాలతో ప్రక్రియ ముందుకు సాగలేదని తెలిపారు. సంబంధిత మంత్రితో ఇప్పటికే చర్చించామని, మరోసారి చర్చించి మెగా టెక్స్‌టైల్ పార్కుకు అనుమతులు, మంజూరు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "చేనేత కార్మికులకు ఏ సమస్య ఉన్నా దానిని నా సమస్యగా గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చేనేత కార్మికులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి లేదా స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, మార్కెట్ సదుపాయాల కల్పనకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేత కార్మికులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. చేనేత రంగం భారత స్వాతంత్ర్య ఉద్యమంతోముడిపడి ఉన్న గొప్ప వారసత్వమని, చేనేత కార్మికుల కళా నైపుణ్యం, కృషి, ప్రతిభ దేశవ్యాప్తంగా ఎంతో గౌరవాన్ని పొందుతున్నాయని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేష్ తెలిపారు. మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన "స్వదేశీ వస్త్రాలను ధరించండి -- విదేశీ వస్త్రాలను బహిష్కరి ంచండి"అనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత రంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. దేశం ఉన్నంతకాలం చేనేత కార్మికుల కళా నైపుణ్యం, గొప్పతనం కొనియాడబడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. చేనేత రంగం ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. చేనేత వృత్తికి ఇది గర్వకారణమన్నారు. చేనేత కార్మికుల కష్టాలు, సమస్యలను గుర్తించిన ప్రభుత్వం వారి కోసం పెన్షన్లు, ముద్ర రుణాలు, ఉచిత విద్యుత్ పథకం, నేతన్న సేవా పథకం తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందకుండా అర్హులైన చేనేత కార్మికులు ఎవరూ మిగిలిపోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన, తమ సమస్యలను చెప్పుకోలేని కుటుం బాలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. "అనర్హులు ఒకరిద్దరు మిగిలినా పరవాలేదు కానీ, అర్హులు ఒక్కరు కూడా మిస్ కాకూడదు" అనే విధానంతో అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకం అమలులో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

కార్యక్రమంలో చేనేత మరియు జౌళి శాఖ అధికారి పవన్ కుమార్ అన్నమయ్య జిల్లా లో ప్రభుత్వం ద్వారా అమలు చేయుచున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల పై నివేదికను వివరించారు.

చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 'నేతన్న సేవలో' పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 3,950 మంది చేనేత కార్మికులు నమోదు చేసుకోగా, అందులో 3,121 మంది చేనేత నూలు నేసే కార్మికులు, 829 మంది పవర్‌లూమ్ కార్మికులు ఉన్నారు. అర్హత ప్రమాణాల ఆధారంగా జిల్లాలో 3,869 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, వారికి మొత్తం రూ.9.67 కోట్ల ఆర్థిక సహాయం అందించబడుతోందన్నారు.

ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి చేనేత మరియు జౌళిశాఖ, డిఆర్డిఏ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ ద్వారా 51 మంది చేనేత మహిళ సంఘ సభ్యులకు రూ. 83,50,001 మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కొంతమంది నేతన్నలకు మదనపల్లి శాసనసభ్యులు చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరామ్, చేనేత శాఖ అధికారి పవన్ కుమార్ ,చేనేత సంఘ నాయకులు నీలకంఠ, సిద్ధప్ప,హరికృష్ణ, సత్యం పురు షోత్తం, నరసింహ, వివిధ మహిళా సంఘాల ప్రతి నిధులు, చేనేత, జౌళి శాఖ అధికారులు, ఇతర జిల్లా అధి కారులు, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎలినినో ప్రభావంపై రైతులకు అవగాహన

**- మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**



**ముద్దనూరు – సూర్య వాస్తవం :** మండలంలోని కోనాపురం గ్రామంలో రైతన్న మీకోసం ఎలినినో కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లా డుతూ తక్కువ వర్షపాతం నమోదు కావడం వలన సాగు చేసిన పంటలు వాడుముఖం పట్టిన వాటిని పరిశీలించి తగు నివారణ చర్యలు తెలిపారు. గ్రామంలో దస్తగిరి అనే రైతు పొలంలో సాగు చేసిన కంది పంట పొలాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలిపారు. రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె 5 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని కోరారు.మోనో క్రోటో ఫాస్ అనే మందును 1.6 యమ్ యల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అన్నారు. బెట్ట ప్రభావం గురికాకుండా 19.19.19 అనే నీటిలో కరిగే ఎరువును 10 గ్రాములు లేదా యూరియాను 2%లేదా లీటరు నీటికి 20 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి అని తెలిపారు.రైతులు ఎలినినో సంరక్షణ పద్ధతులను పాటించి పంటలు బెట్టకు గురి కాకుండా కాపాడుకోవాలని కోరారు. ఎలినినోను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తగు అవగాహన చర్యలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియచేస్తున్నామని తెలిపారు. తక్కువ కాల పరిమితి గల పంటలను సాగు చేసుకోవాలి అన్నారు. అన్ని గ్రామాల్లో ఆర్ యమ్ కె ఎలినినో కార్యక్రమం ద్వారా సిబ్బంది అందరూ ఆయా గ్రామాల్లో సాగు చేసిన పంటలను సర్వే నెంబర్ల వారిగా పరిశీలన చేసి ఎలినినో సంరక్షణ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు.గ్రామంలో సాగు చేసిన పంటలను పరిశీలించి పంట నమోదు గురించి కూడా అవగాహన కల్పించి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ విహెచ్ ఏ ప్రశాంత్ కుమార్,గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ ధరణి మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# ‘కొరియన్ కనకరాజు’ మూవీ రివ్యూ



కొంత కాలంగా కెరీర్‌లో బలమైన కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న కథానాయకుడు వరుణ్‌తేజ్. ఇప్పటి వరకు అన్ని తరహా చిత్రాలు చేసిన వరుణ్ ఈ సారి సక్సెస్ కోసం హారర్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఎంచుకున్నాడు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసిందా? వరుణ ్‌తేజ్‌కి ఈ సినిమా విజయాన్ని అంది ంచిందా? అనేది సమీక్షలో తెలుసుకుందాం. కనకరాజు చెక్క భజన మండలి పేరుతో ప్రదర్శనలు ఇస్తూ ఆ డబ్బుతో కుటుంబానికి ఆర్థికంగా తోడుండే యువకుడు కనకరాజు (వరుణ్‌తేజ్). స్నేహితుడు కిష్టప్ప (సత్య) అండ్ గ్యాంగ్‌తో స్నేహం చేస్తూ, ఎమ్మెల్యే అవ్వాలని ప్రయత్నించే చెంగారెడ్డి (సునీల్) మనుషులతో గొడవలతో జీవితాన్ని గడుపుతుంటాడు. కియా కార్ కంపెనీలో పనిచేస్తూ ఎప్పటికైనా కొరియాకు వెళ్లి అక్కడే స్థిరపడాలని అనుకునే చైత్ర (రితికా నాయక్)ను చూసి తొలిచూపులోనే ప్రేమలో పడతాడు. ఇంతలో అనుకోకుండా కొరియా నుంచి రకరకాలుగా ట్రావెల్ అవుతూ వచ్చిన కొరియాకు చెందిన ఓ వస్తువు నుంచి కనకరాజు శరీరంలోకి ఓ ఆత్మ ప్రవేశిస్తుంది. అప్పట్నుంచీ కనకరాజు చేష్టలు, ప్రవర్తన వింతగా మారిపోతుంది. తనలో ఓ కొరియన్ వ్యక్తి ఆత్మ ప్రవేశించిందని తెలుసుకున్న కనకరాజు ఆ ఆత్మ కోరికలు తెలుసుకోని అవి నెరవేర్చడానికి, స్నేహితుడు కిష్టప్ప, కొరియా భాష తెలిసిన చైత్రతో కొరియాకు వెళ్లతాడు. అయితే కనకరాజుకు అక్కడికి వెళ్లాక జరిగిందేమిటి? కనకరాజు బాడీలో నుంచి ఆ ఆత్మ బయటికొచ్చిందా? కొరియాకు వెళ్లిన తరువాత తెలిసిన నిజమేమిటి? ఆ ఆత్మ నుంచి కనకరాజుకు ఎలా విముక్తి దొరికింది? అనేది మిగతా కథ.హారర్, ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా నుంచి ప్రేక్షకులు ఏమీ ఆశించి వస్తారో ఫక్తుగా అలాంటి కమర్షియల్ అంశాలను జోడించి దర్శకుడు మేర్లపాక గాంధీ ఈ చిత్ర కథ,కథనాలు రాసుకున్నాడు.ప్రేక్షకులను ఎంటర్‌టైన్‌మెంట్ చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఫక్తు కమర్షియల్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ ‘కొరియన్ కనకరాజు’. అయితే ప్రేక్షకులను భయపెట్టే అంశాలపై కాకుండా హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌పైనే దర్శకుడు గురిపెట్టాడు. సినిమా తొలిభాగం కాస్త స్లోగా ప్రారంభమైనప్పటికీ ఇంటర్వెల్‌కు వచ్చే సరికి కథ, కథనాలు ఆసక్తిగా మారుతాయి. సినిమా మొదట్నుంచీ ఎంటర్‌టైన్‌మెంట్‌గ బాగానే వర్కవుట్ అయ్యింది. హారర్ కామెడీ మిక్స్‌డ్ సన్నివేశాలతో ఆసక్తిని రేకెత్తిస్తూనే ఎంటర్‌టైన్‌మెంట్‌ను పంచారు. ఓ సాధారణ కథకు కొరియన్ నేపథ్యం జోడించడంతో కామెడీకి స్కోప్ పెరిగింది.

ఈ అవకాశాన్ని దర్శకుడు చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు. ఇక సెకండాఫ్‌లో అక్కడక్కడ సాగతీతగా అనిపించి, తడబడినా ఎంటర్‌టైన్‌మెంట్‌తో దర్శకుడు గట్టెక్కించాడు. ముఖ్యంగా సత్య కామెడీ టైమింగ్, సత్య, వరుణ్‌తేజ్ మధ్య వచ్చే సన్నివేశాలు ఆడియన్స్‌కు వినోదాన్ని పంచుతాయి. ఆత్మ కనకరాజు శరీరంలోకి ప్రవేశించినప్పటి నుండి సత్య, వరుణ్‌లు కామెడీతో నవ్వులు పూయించారు. అయితే పెంపుడు కుక్క కనిపించకపోవడం సన్నివేశంలోని ట్విస్ట్ కాస్త ఇబ్బందిగానే అనిపిస్తుంది. అక్కడ కామెడీ వర్కవుట్ అయినా అలాంటి సన్నివేశాన్ని అందరూ జీర్ణించుకోలేరు. కొరియన్ గ్యాంగ్స్‌తో చేసే యాక్షన్ సన్నివేశాలతో పాటు అక్కడి సన్నివేశాల్లో కామెడీ ఆకట్టుకుంటుంది. అయితే ఇలాంటి కథల్లో లాజిక్‌లను దర్శకులు పెద్దగా పట్టించుకోరు. తమ కన్వీనెంట్ రైటింగ్‌తో సన్నివేశాల్లో వినోదం ఎలా జొప్పించాలో, ఆ సన్నివేశాన్ని ఎలా గట్టెక్కించాలో అనేది వాళ్ల మైండ్‌లో ఉంటుంది. దర్శకుడు మేర్లపాక గాంధీ కూడా ఈ సినిమా విషయంలో అన్నీ లాజిక్‌లను విస్మరించాడు. అంతేకాదు లాజిక్‌లు ఆలోచించే సమయం కూడా ప్రేక్షకుడు ఆలోచనలో లేకుండా వినోదాన్నిపంచడంలో సక్సెస్ అయ్యాడు. వీడియో కాల్‌లో మురళీధర్ గౌడ్ చేయించే క్షుద్ర పూజలో ఉండే హిలేరియస్ కామెడీ ఈ చిత్రానికి హైలైట్.అయితే పతాక సన్నివేశాల్లో ఆత్మల ఫైట్ మాత్రం ఫోర్స్‌డ్‌గా పెట్టినట్లు అనిపిస్తుంది. అయితే కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ కోసం చూసే ప్రేక్షకులు ఇలాంటి మైనస్‌లను పట్టించుకునే అవకాశం లేదు. వరుణ్‌తేజ్ సరికొత్త పాత్రలో కనిపించాడు. ఒకవైపు హాస్యాన్ని పంచుతూనే మరోవైపు ఎమోషన్, యాక్షన్ సన్నివేశాల్లో తన మార్క్ నటనను కనబరిచాడు.

యాస, లుక్ కూడా కొత్తగా ఉంది. ఈ సినిమాలో ఆయన కామెడీ టైమింగ్ ఎఫ్–2లో వరుణ్ పాత్రను గుర్తుచేస్తుంది. ఇక కమెడియన్ సత్య ఈ సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్. ఆయన పండించిన వినోదం ఆడియన్స్‌ను హిలేరియస్‌గా నవ్విస్తుంది. ఆయన పంచ్‌లు, కామెడీ టైమింగ్ ఈ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి.మురళీధర్ గౌడ్‌తో చేసిన కామెడీ కడుపుబ్బా నవ్విస్తుంది. చెంగారెడ్డి పాత్రలో విలన్‌గా కనిపిస్తూనే కామెడీ పండించాడు సునీల్. రితికా నాయక్ నటనతో అలరిస్తుంది. మురళీధర్ గౌడ్ నవ్వులు పండించాడు. తమన్ నేపథ్య సంగీతం సన్నివేశాన్ని మరింత బలంగా మార్చింది. మనోజ్‌రెడ్డి ఫోటోగ్రఫీ కథ మూడ్‌ను క్యారీ చేసింది. ట్విస్ట్‌లపై, ప్రేక్షకులను భయపెట్టే అంశాలపై కాకుండా, పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌పై దృష్టిని పెట్టి ఈ చిత్ర కథ, కథనాలు బలంగా రాసుకున్న దర్శకుడు మేర్లపాక గాంధీ తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు. నిర్మాణ విలువలు కూడా ఉన్నతంగా ఉన్నాయి. ఫైనల్‌గా లాజిక్‌లు ఆలోచించకుండా ఫన్ మ్యాజిక్‌ను ఎంటర్‌టైన్‌మెంట్ కోరుకునే ఆడియన్స్‌కు పూర్తి సంతృప్తినిచ్చే చిత్రమిది.



## భావోద్వేగభరితంగా ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ ట్రైలర్ !




తమిళ కథానాయకుడు సూర్య నటిస్తున్న స్ట్రయిట్ తెలుగు చిత్రం ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఆగస్టు 14, 2026న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శుక్రవారం (నేడు) విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందుతోన్న కుటుంబ కథా చిత్రంగా ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ ప్రేక్షకుల ముందుకు రాబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. ‘నా బాబు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాలి’ అంటూ రాధికా శరత్ కుమార్ డైలాగ్ నుంచి, గెలిచే వరకు ఆగకూడదు.. గెలిచిన తరువాత ఆ గెలుపు గురించి ఎక్కువ మాట్లాడకూడదు అంటూ సూర్య చెప్పే డైలాగ్ వరకు ట్రైలర్ ఆద్యంతం ఎంతో భావోద్వేగభరితంగా అనిపిస్తుంది. ‘నీ సీటు చాలా స్ట్రాంగ్’, ‘ఇప్పుడు ఎందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు’ అంటూ కథనాయిక మమితా బైజు సూర్యను టీజ్ చేస్తూ చెప్పే సంభాషణలు ఫన్నీగా అనిపించాయి. ట్రైలర్‌లో ఎమోషన్స్, సెన్సిటివ్ ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్ ఇలా అన్నీ మిక్స్ చేసి దర్శకుడు సినిమా కథాంశాన్ని ఆడియన్స్‌కు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నలభై ఏళ్ల వయసులో అంతర్జాతీయ పిస్టల్ షూటర్‌గా సూర్య ఎలా ఎదిగాడు? అనే అంశాన్ని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. ట్రైలర్‌తో ఆసక్తి కలిగించి సినిమా గురించి వెయిట్ చేసే విధంగా దర్శకుడు వెంకీ అట్లూరి చేసిన ట్రైలర్ కట్ బాగుంది. జీవీ ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఆహ్లాదంగా అనిపించింది.



# వార్మప్ మ్యాచ్: భారత స్పిన్నర్లు రాణించినా..
## తొలిరోజు లంక ఎలెవన్ భారీ స్కోరు




శ్రీలంకతో జరగనున్న టెస్టు సిరీస్‌కు ముందు భారత జట్టు ఆడుతున్న మూడు రోజుల వార్మప్ మ్యాచ్ తొలిరోజు ఆట ముగిసింది. భారత స్పిన్నర్లు రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్ రాణించినప్పటికీ, శ్రీలంక క్రికెట్ ఎలెవన్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 363 పరుగుల భారీ స్కోరు సాధించింది.శుక్రవారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక జట్టుకు ఓపెనర్లు నిషాన్ మదుష్క (66), రవిందు రసంత (71) అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి భారత పేసర్లు మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలపై ఆధిపత్యం చెలాయించారు. అయితే, మదుష్క రనౌట్‌గా వెనుదిరగడంతో ఈ భాగస్వామ్యానికి తెరపడింది.భోజన విరామం తర్వాత భారత స్పిన్నర్లు పుంజుకున్నారు. ఐపీఎల్ 2026 తర్వాత తొలిసారి బరిలోకి దిగిన రవీంద్ర జడేజా (2/64) కీలక వికెట్లు పడగొట్టాడు. యువ స్పిన్నర్ మానవ్ సుతార్ (2/48), కుల్దీప్ యాదవ్ (2/76) కూడా తమ స్పిన్‌తో లంక బ్యాటర్లను ఇబ్బంది పెట్టారు. ఫ్లాట్‌గా ఉన్న పిచ్‌పై స్పిన్నర్లు టర్న్ రాబట్టడంతో శ్రీలంక మిడిల్ ఆర్డర్ తడబడింది.లంక జట్టులో కెప్టెన్ సోనాల్ దినూష (52) కూడా హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ ఒక వికెట్ తీశాడు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా దూరమవడంతో ఈ మ్యాచ్‌కు కేఎల్ రాహుల్ నాయకత్వం వహిస్తున్నాడు. ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో భారత బౌలర్లకు ఇది మంచి ప్రాక్టీస్‌గా ఉపయోగపడినప్పటికీ, తొలిరోజే 360కి పైగా పరుగులు ఇవ్వడం ఆందోళన కలిగించే అంశం.

## అదరగొట్టిన ప్రజ్ఞానంద..
## సెయింట్ లూయిస్ టైటిల్ కైవసం



భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద మరోసారి తన సత్తా చాటాడు. అమెరికాలో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ సెయింట్ లూయిస్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచాడు. ఒక రౌండ్ మిగిలి ఉండగానే టైటిల్‌ను ఖాయం చేసుకున్నాడు.చివరి ప్రత్యక్ష పోరులో జవోఖిర్ సిందరోవ్‌తో ప్రజ్ఞానంద డ్రా చేసుకున్నాడు. ఈ ఫలితంతో టైటిల్ అతని సొంతమైంది. మొత్తం 35 పాయింట్లకు గాను 23 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు.సిందరోవ్ 22 పాయింట్లతో రెండో స్థానం దక్కించుకున్నాడు. వెస్లీ సో 20.5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. లెవాన్ అరోనియన్ 19 పాయింట్లతో నాలుగో స్థానం సాధించాడు.ఈ విజయంతో ప్రజ్ఞానందకు 50 వేల అమెరికన్ డాలర్ల నగదు బహుమతి లభించింది. అలాగే గ్రాండ్ చెస్ టూర్‌లో 13 పాయింట్లు కూడా ఖాతాలో చేరాయి. ప్లేఆఫ్ అవసరం లేకుండానే నేరుగా టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ ఫలితంతో గ్రాండ్ చెస్ టూర్ మొత్తం ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఫాబియానో కరువానా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.జులై 31 నుంచి ఆగస్టు 7 వరకు జరిగిన ఈ టోర్నీలో ప్రపంచంలోని 10 మంది అగ్రశ్రేణి గ్రాండ్‌మాస్టర్లు పోటీపడ్డారు. ఐదు రోజుల పాటు జరిగిన పోటీల్లో ప్రజ్ఞానంద ఆరంభం నుంచే ఆధిక్యాన్ని కొనసాగించాడు. చివరి వరకు సిందరోవ్ గట్టి పోటీ ఇచ్చినా టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో ఆగిపోయాడు.ఈ ఏడాది జూన్‌లో నార్వే చెస్ టోర్నమెంట్‌లోనూ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. ఆ ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను గెలిచిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు.



## కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టిన అజింక్యా రహానే

**యూరోపియన్ టీ20 లీగ్‌లో ఆడనున్న అజింక్యా రహానే**

**అమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్ జట్టుకు మార్క్యూ ప్లేయర్‌గా ఒప్పందం**

**అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వెంటనే ఈ ప్రకటన**

**ఆగస్టు 26 నుంచి ప్రారంభం కానున్న తొలి ఎడిషన్ ఈటీపీఎల్**

**యూరప్‌లో క్రికెట్ అభివృద్ధికి ఇది కీలక ముందడుగు**

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజింక్యా రహానే తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వెంటనే, యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్)లో అడుగుపెట్టాడు. ఈ లీగ్ తొలి ఎడిషన్ కోసం అమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్ ఫ్రాంచైజీకి కీలక ఆటగాడిగా రహానే సంతకం చేశాడు. ఈ విషయాన్ని ఫ్రాంచైజీ యాజమాన్యం నేడు అధికారికంగా వెల్లడించింది.ఐసీసీ ఆమోదం పొందిన యూరప్‌లోని మొట్టమొదటి టీ20 లీగ్ ఇదే కావడం విశేషం. ఈ లీగ్ తొలి సీజన్ ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 20 వరకు జరగనుంది. ఇందులో గ్లాస్గో, అమ్‌స్టర్‌డామ్, ఎడిన్‌బర్గ్, డబ్లిన్, బెల్ఫాస్ట్, రోటర్‌డామ్ నగరాలకు చెందిన ఆరు ఫ్రాంచైజీలు పోటీ పడనున్నాయి.భారత్ తరఫున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌లు ఆడిన రహానేకు అపారమైన అనుభవం ఉంది. ఐపీఎల్‌లో 212 మ్యాచ్‌లు ఆడి, ఇటీవలి సీజన్లలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నాయకత్వం వహించాడు. రహానే చేరికపై అమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ వా హర్షం వ్యక్తం చేశాడు. రహానే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు, వినయం జట్టుకు ఎంతో మేలు చేస్తాయని అన్నాడు.యూరప్‌లో క్రికెట్ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం, ఒక విజయవంతమైన ఫ్రాంచైజీని నిర్మించడంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని రహానే పేర్కొన్నాడు. ఈ కొత్త లీగ్‌కు రహానే వంటి స్టార్ ఆటగాడి రాక మంచి బూస్ట్ ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సీమకు త్రాగు, సాగుకు వెంటనే నీరు విడుదల చేయాలి..!

**- అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**
**- రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి**



**మైదుకూరు - సూర్య వాస్తవం:** శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా తక్షణం త్రాగునీటి తోపాటు పంటల సాగుకు వెంటనే నీరు విడుదల చేయాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రైతువిభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో ఖరీఫ్‌లో సాగు కావలసిన పంటల విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోయింది. ఎక్కడో కొంత బోర్ల కింద మాత్రమే పంటలు సాగు చేశారు. ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు అయినా తగినంత వర్షపాతం లేకపోవడంతో ఆ పంటలు కూడా వేయలేని పరిస్థితి దాపురించింది. జిల్లాలో ఉన్న రిజర్వాయర్లలో నీటిమట్టం పూర్తిగా అడుగంటి పోయింది. ప్రస్తుతం రిజర్వాయర్లలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా వచ్చే నీటితో నిండే రిజర్వాయర్లు గోరకల్లు రిజర్వాయర్ లో2.4 టీఎంసీలు, అవుకు రిజర్వాయర్ లో 0.76 టీఎంసీ, గండికోట రిజర్వాయర్ లో 15.87. టీఎంసీ, వామి కొండ రిజర్వాయర్లో 0.65, సర్వరాయ సాగర్ 0.45, చిత్రావతి 3.36, పైడిపాలెం 3.15, మైలవరం రిజర్వాయర్లో 2.46 టీఎంసీల నీరు ఉన్నది. వెలుగోడు 1.65 టీఎంసీలు, ఎస్సార్ 1తెలుగు గంగా డ్యామ్ లో 090 టిఎంసీలు, ఎస్ ఆర టీఎంసీల, బ్రహ్మం సాగర్,నికరజలాలు వాటా కలిగిన కేసీ కెనాల్ 10 టిఎంసిల నీరు రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యు లేటర్ ద్వారా నీరు విడుదల చేసి జిల్లాలోని ప్రాజెక్టులకు, కేసీ కెనాల్‌కు నీరు అందించాలని అఖిల భారత రెడ్డి సంఘం డిమాండ్ చేస్తోంది. పట్టిసీమ ద్వారా కృష్ణ డెల్టా ఆయకట్టుకు నీరు వదిలి ఆ మేరకు శ్రీశైలం వెనుక జలాలను రాయలసీమకు మళ్ళి స్తామని ప్రభుత్వం అనేక దఫాలుగా ప్రకటనలు చేసింది. ఆ మాటలు నీటి మీద రాతలుగా ఉండకుండా ఆచరణలో పెట్టాల్సి ఉందని అప్పుడే రాయలసీమ జిల్లాలకు కొంతైనా మేలు చేసిన వారు అవుతారని ఆ దిశగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పైన ఒత్తిడి తెచ్చి నీరు అందించేందుకు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని రెడ్డి సంఘము నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు అమ్మిరెడ్డి చిన్న అంకిరెడ్డి, భూమిరెడ్డిపల్లె వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ పోర్టల్‌తో యువతకు విస్తృత అవకాశాలు

**- విద్యార్థులు, ఛాత్రోపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు కావాలి**
**- డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** దేశ యువతకు విద్య, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, నాయకత్వ వికాసం వంటి అనేక అవకాశాలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మై భారత్ పోర్టల్‌లో విద్యార్థులు, ఛాత్రోపాధ్యాయులు తప్పనిసరిగా నమోదు కావాలని డైట్ రాయచోటి ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం డైట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మై భారత్ పోర్టల్ ద్వారా విద్యార్థులు, యువత తమ ప్రతిభను చాటుకునే అవకాశాలతో పాటు కెరీర్ గైడెన్స్, ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణలు, ప్రభుత్వ యువ జన కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో ఇటువంటి డిజిటల్ వేదికలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మై భారత్ నోడల్ ఆఫీసర్ గిరిబాబు యాదవ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా ప్రదర్శించి, మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు వెంకట సుబ్బారెడ్డి, మోహన్ నాయక్, వై.సి. రెడ్డప్ప రెడ్డి, ఇలియాస్ అహ్మద్, ఓబుల్ రెడ్డి, తిరుపతి శ్రీనివాస్, ఉషా మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు టీడీ వ్యాక్సిన్ తప్పనిసరి

**- డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ మల్లేష్**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** టి.డి వ్యాక్సిన్ వేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. స్థానిక వైద్య సిబ్బంది అక్కడ చదువుతున్న అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు టి.డి వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా పరిశీలించను వచ్చిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మల్లేష్ అనంతరం విద్యార్థిని విద్యార్థులకు డి.టి వ్యాక్సిన్ పై అవగాహన కల్పించడం జరిగింది.డిఫ్తీరియా టెటనస్ వంటి వ్యాధులు రాకుండా ఈ టీకా ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం గురు స్వప్న, ఫిమేల్ హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి,ఆశా వర్కర్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ దీక్షలు చేపట్టడం అంతా ఒక డ్రామా

**- రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** డీఎస్సీ నిర్వహణపై ఏ వేదికపై కైనా చర్చకు సిద్ధమంటూ ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వైసిపి అధినేత జగన్‌కు సవాల్ విసిరిన వైసిపి స్పందించక డీఎస్సీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ నిరాహార దీక్షలు వైసిపి శ్రేణులు చేపట్టడం తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ఆడుకున్న పెద్ద డ్రామా అని రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రవాణా, క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి కల్పన పరిశ్రమల ను దెబ్బతీయటమే వైసిపి విధానమని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసిపి తమ ఉనికిని కాపాడుకోవడానికి ఇలాంటిడ్రామాలు ప్రదర్శి స్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. విశాఖలో ఐటి ప్రాజెక్టులు గూగుల్, ఏఐ హబ్ రాకుండా వైసీపీ నేతలు లీగల్ అడ్డంకులు సృష్టిస్తున్నారని రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఇబ్బందులు ఉన్నాయని ఆరోపిస్తూ వైసిపి నేతలు మంత్రి లోకేష్‌ను రాజీనామా కోరడం విడ్డూరంగా ఉందని వైసిపి నేతలు ఎన్ని నాటకాలు ఆడిగిన ఇక వారికి రాజకీయ భవిష్యత్తు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు ఉదయగిరి మస్తాన్ , జిలాని, విష్ణు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పరిసరాలు అద్భుతం

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** కాలజ్ఞాన సృష్టికర్త, భూత, భవిష్యత్, వర్తమానాలను రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పరిసరాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని టీవీ సీరియల్ మాటల రచయిత ఆసం శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని ఆయన దర్శించుకున్నారు.మఠం ఆధ్యాత్మిక వాతావరణం, పరిసరాల ప్రశాంతత తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ మర్యాదలతో ఆసం శ్రీనివాసులకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మఠం విశిష్టత, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కాలజ్ఞానం, ఆధ్యాత్మిక వైభవం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకదీపం గుండె నిండా గుడిగంటలు, పొదిరిల్లు సీరియల్ ను ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు అన్నారు. ఈ కార్యక్రమంలో మఠానికి చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఓడిఎఫ్ సాధనే లక్ష్యంగా పనిచేయాలి



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో రామచంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్ పై రెండు రోజుల శిక్షణ తరగతుల భాగంగా చివరి రోజున పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ ప్రత్యేక అధికారులు తప్పకుండా తిరిగి పరిశుభ్రతపై పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు. వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి హుండీ ఆదాయం రూ.31,76,546



**రాయచోటి - సూర్య వాస్తవం:** శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో పర్మినెంట్ హుండీలు పహాణి కార్యక్రమం 25.03.2026 వ తేది నుండి 07.08.2026 వరకు అనగా 135 రోజులకు గాను శ్రీ వీరభద్రస్వామి వారి హుండీ ఆదాయం రూ.22,80,370లు, శ్రీభద్రకాళీ అమ్మవారి హుండీ ఆదాయంరూ.3,78,830లు, శ్రీవిగ్నేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.113398లు,

శ్రీఅఘోరాలింగేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.139830లు శ్రీసుబ్రమణ్య స్వామి, కాలభైరవ స్వామి, శ్రీ నవగ్రహ మండపం హుండీ ఆదాయం రూ.59520 మొత్తం రూ.2971984లు డిసిసి బ్యాంకు రాయచోటి బ్రాంచ్ వారికి స్వాదీనము చేసి దేవస్థానము అకౌంటుకు జమ చేయించడమైనదని ఆలయ చైర్మన్ మనోజ్ కుమార్, ఈవో, సహాయ కమిషనరు డి.వి. రమణారెడ్డిలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అన్నదానం హుండీ ఆదాయంరూ.204562లు స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా రాయచోటి బ్రాంచ్ వారికి స్వాధీనంచేసి దేవస్థానం అకౌంట్ నందుజమచేయడమైనదని తెలిపారు. వీరభద్రుని హుండీ ఆదాయం రూ.31, 76,546లు. బంగారు 020 గ్రాముల 100 మిల్లి గ్రాములు, వెండి 001 కేజీ 922 గ్రాములు వచ్చినది. వచ్చిన బంగారు వెండి వస్తువులను దేవస్థానము లాకర్ నందు ఉంచడమైనది. ఈ హుండీ కౌంటింగ్ కార్యక్రమం అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ, అధికారి సి. విశ్వనాథ్ పర్యవేక్షణలో జరిగినది. ఈ కౌంటింగ్ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కారంశెట్టి గిరి, ఓ.సుబ్రహ్మణ్యం, జి. నాగేశ్వర్లు, డిసిసి, రాయచోటి బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ టి.చంద్రశేఖర్ మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నట్లు వారు తెలియజేశారు.

## ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించిన టీడీపీ నేతలు

**- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన**



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు టీడీపీ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు, టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో రేకలకుంట పంచాయతీ పరిధిలోని డి. అగ్రహారం గ్రామంలో శుక్రవారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను తెలియ జేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలు, అవసరాలను కూడా నాయకులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి తోకల రామచంద్రతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులంలో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం




**తొండూరు- సూర్య వాస్తవం:** మండలంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి 5వ, 6వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వి. ఉషారాణి శుక్రవారం తెలిపారు. 5వ తరగతిలో ఓసీ విభాగంలో ఒక సీటు, ఎస్టీ విభాగంలో రెండు సీట్లు, ఎస్సీ విభాగంలో 30 సీట్లు అందుబాటులో ఉన్నాయని, అలాగే 6వ తరగతిలో ఎస్సీ విభాగంలో 6 సీట్లు, ఎస్టీ విభాగంలో ఒక సీటు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలకు సంబం ధించిన పూర్తి వివరాల కోసం 9704550129 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ వి. ఉషారాణి తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : 41/1320, Sankarapuram, Kadapa, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, CELL : : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )

# అక్రమ బియ్యంగాళ్ళు ఆరెస్ట్

- మూడో పట్టణ పోలీసుల తనిఖీల్లో అక్రమ రవాణా వెలుగులోకి
- రెండు ఆటోలు స్వాధీనం.. ఇద్దరు వ్యక్తుల అరెస్టు
- కేసు నమోదు చేసి రెవెన్యూ అధికారులకు బియ్యం అప్పగింత






**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు కేటుగాల్లని అనంతపురం మూడవ పట్టణ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రెండు ఆటోలను, 60 బియ్యం ప్యాకెట్లలో ఉన్న మొత్తం 3,000 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. కౌలుట్లయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# జిల్లావ్యాప్తంగా పోలీసుల ముమ్మర తనిఖీలు

- రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..
నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి..
- మద్యం సేవించి డ్రైవింగ్ వారిపై ఉక్కుపాదం



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం జిల్లాలోని అన్ని పోలీస స్టేషన్ల పరిధిలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. రహదారి నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై జరిమానాలతో పాటు అవసరమైన సందర్భాల్లో కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ప్రజల సహకారం అవసరం. రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించగలమని పోలీసులు తెలిపారు. ప్రజల ప్రాణరక్షణ కోసమే నిరంతరం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, వాహనదారులు స్వీయ నియంత్రణతో వ్యవహరించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఉరవకొండలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- రెవెన్యూ రికార్డుల భద్రతపై ప్రత్యేక దృష్టి
- పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ఆరా
- జనగణన క్షేత్రస్థాయి పనులపై అధికారులకు సూచనలు

**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శుక్రవారం ఉరవ కొండ ప్రధాన కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల పనితీరు, రికార్డుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలను ఆయన పరిశీలించారు. తొలుత ఉరవకొండ మండల కేంద్రంలోని పాత తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రెవెన్యూ రికార్డు రూమ్‌ను తనిఖీ చేసి రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.అసైన్డ్ భూములకు సంబంధించిన ఫైల్స్, స్కెచ్‌లు, భూ సర్వే డైలాట్ తదితర ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. మొబైల్ యాప్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించి, సంబంధిత వివరాలన్నింటినీ సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారం, రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జనగణన (సెన్సెస్) క్షేత్రస్థాయి పనులకు సంబంధించి జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. నిర్దేశిత కాలక్రమం ప్రకారం పనులను పూర్తి చేయాల్సిన తీరుపై పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లకు అందిస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో బీవీ రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జీపు జాతను జయప్రదం చేయండి

- సిపిఐ నియోజకవర్గ సమితి




**బనగానపల్లె -సూర్య వాస్తవం**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈనెల 13 14 తారీఖున బనగానపల్లె నియోజకవర్గం లో యాగంటి క్షేత్రం ముఖ ద్వారం అయినటువంటి పాతపాడు గ్రామం నుండి ప్రారంభం అయ్యి కొలిమిగుండ్ల మండలంలో 14 తారీకు సాయంత్రం బహిరంగ సభ ఈ జాతకు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరు అవుతున్నారు ఈ జాత ముఖ్య ఉద్దేశం బనగానపల్లె ప్రాంతంలో ఉన్నటువంటి పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని బనగానపల్లె పట్టణాల్లో మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని వరి పంట సాగు చేస్తున్న రైతులకు యూరియా సకాలంలో అందించాలని బనగానపల్లె పట్టణంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని బనగానపల్లె ప్రాంతంలో రైతులకు ఉచిత గోడౌన్లను నిర్మించి పంట నిల్వ చేసే సమయంలో ఉచితంగా నిలువ చేసుకోవాలని బనగానపల్లె ప్రాంతంలో ఫెర్టిలైజర్స్ షాపులలో పురుగు ఎరువు మందులు ధరలు అధిక ధరలకు విక్రయిస్తున్న షాపులపై చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ప్రాంతంలో ఉన్నటువంటి ఎస్సార్ బీసీ కాలువ కింద ఉన్నటువంటి చిన్న కాలువలను పూడిక తీసి సమీపాన ఉన్న పొలాల రస్తాలను గ్రావెల్ తోలి రోడ్డు విస్తరణ చేయాలని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలను తొందరగా నిర్మించాలని బనగానపల్లె మరియు అన్ని మండలాల కేంద్రాలలో 200 మీటర్లకు మరుగుదొడ్లు నిర్మించాలని మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని దత్తనాల చెరువు సామర్థ్యం పెంచి పాతపాడు మీరాపురం మాదాసు పల్లె సాధు కొట్టం యాగంటి పల్లె యన కండ్ల గ్రామాలకు నీరు అందించాలని అవుకు చెరువు కు మరమ్మత్తులు చేయాలని పరిశ్రమల పేరుతో రైతుల దగ్గర బలవంతపు భూసేకరణ ఆపాలని కాలుష్యం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రజల పక్షాన ప్రభుత్వానికి విన్నవిస్తూ జరుగుతున్న ఈ జాతను కార్మికులు రైతులు యువజనులు మహిళలు మేధావులు ప్రజాస్వామ్య భావాలున్న సోదరి సోదరులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం . ఈ సమావేశంలో సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య అవుకు మండల కార్యదర్శి నాగ ఆంజనేయులు కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# డీఎస్సీ-2025పై వైసీపీ ఆరోపణలు నిరాధారం

- రిలే దీక్షల్లో అభ్యర్థులు కాదు.. వైసీపీ నాయకులు, కార్యకర్తలే
- టీడీపీ సీనియర్ నాయకుడు ప్యారం కేశవానంద విమర్శలు



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** డీఎస్సీ-2025 నియామకాలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు ప్యారం కేశవానంద అన్నారు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలని ఆయన విమర్శించారు.శుక్రవారం ఉరవకొండలో విలేకరులతో మాట్లాడిన ప్యారం కేశవానంద.. గత రెండు రోజులుగా కొనసాగుతున్న రిలే దీక్షల్లో డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు కనిపించడం లేదని, కేవలం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలే పాల్గొంటున్నారని ఆరోపించారు. డీఎస్సీ-2025 నియామక ప్రక్రియను ప్రభుత్వం మెరిట్, రోస్టర్, నిబంధనలను అనుసరిస్తూ పారదర్శకంగా నిర్వహించిందని తెలిపారు. నియామక ప్రక్రియకు సంబంధించి అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి అధికారికంగా పరిష్కరించుకోవచ్చన్నారు.రాజకీయ ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ నిరుద్యోగులను రెచ్చగొట్టి డీఎస్సీ నియామకాలపై అనుమానాలు సృష్టిస్తూ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తోందని ప్యారం కేశవానంద ఆరోపించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని విమర్శించారు.ప్రస్తుతం వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రభుత్వంపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదని, రాజకీయ ప్రేరేపిత దీక్షలు, ఆరో పణలు మానుకుని వాస్తవాలను తెలుసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వైఎస్సార్‌సీపీ నాయకు లకు సూచించారు. లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ప్యారం కేశవానంద హెచ్చరించారు.

# 25 సంవత్సరాలు సేవ చేసిన వెంకట్ నాయక్ కు ఘన సన్మానం



**ప్యాపిలి- సూర్య వాస్తవం :** స్థానిక ప్యాపిలి ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయం లో ప్యాపిలి మండల అధ్యక్షుడు జి మద్దిలేటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఇటీవలే ఎస్ టి యు రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల కమిటీ కో కన్వీనర్ నియమితులైన ఈ వెంకట నాయక్ ని సమావేశానికి హాజరైన సభ్యులందరూ వెంకట్ నాయక్ సంఘానికి మరియు ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవలు కొనియాడి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ సంఘానికి, మరియు ఉపాధ్యాయులకు 25 సం పైగా తాను చేసిన సేవకు తగిన గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విదంగా ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 12 వ పి ఆర్ సి కమీషన్ ను నియమించి, 30% ఐర్ ను ప్రకటించి, 5 పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కె . కిరణ్ కుమార్, బి . చంద్ర మౌళి,పరమేష్,రాంప్రసాద్, వెంకటేష్,సుదర్శన్ రెడ్డి, మరియు ప్రధాన కార్యదర్శి బి వై మద్దిలేటీ, ఆర్థిక కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి, మరియు శివ,మనోజ్, భాను, లు పాల్గొన్నారు,.

# ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**బేతంచర్ల -సూర్య వాస్తవం :**

బేతంచర్ల మండలంలోని గొర్లగుట్ట గ్రామంలో ఉన్న మండల పరిషత్ ఉన్నత పాఠశాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, మౌలిక వసతులు మరియు మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు.

విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ



# గ్రామలలో కనబడని ఫ్రైడే డ్రైడే...

- తనియాలి హరిజనవాడ,తనియాలి కమ్మ కండ్రిగ...
- వీధుల్లో ఎక్కడ చూసినా నిలువ చేరిన మురికి నీరు.
వ్యాధులకు నిలయలుగా గ్రామాలు...పట్టించుకోని సంబంధిత అధికాఓరులు





**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** రాష్ట్రప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాల తో పాటు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల్ని నిర్వహించి ఎలాంటి సీజన్ వ్యాధులు ప్రజలకు సోకకుండా తను చర్యలు చేపట్టాలని ప్రభుత్వం తెలుపుతూ ఉంటే. సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెక్కినట్లు పట్టించుకోవడం లేదు.గ్రామాలలో ఎక్కడ చూసినా నిలువ చేరిన బురద నీరు వీధులన్నీ అపరిశుభ్రంగా దర్శనమిస్తూ ఉన్నాయి.ప్రతి శుక్రవారం గ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి నిలువ ఉన్న నీటిని తొలగించి దోమల ఉత్పత్తిని అరికట్టాలని ప్రభుత్వం తెలుపుతూ ఉంటే.గ్రామాలలో ఫ్రైడే
డ్రైడే కార్యక్రమం కనుమరుగవుతుంది,వివరాల మేరకు మండల పరిధిలోని తనీయాలి హరిజనవాడ తనియాలి కమ్మకండ్రిగ గ్రామాలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు జరపలేదు ఆ గ్రామాలలో వీధుల్లో మురికి నీరు నిలువచేరి అందులో దోమలు లార్వా క్రిమి కీటకాలు ఉత్పత్తి అధికంగా ఉండడం వల్ల ఆ గ్రామాలలో సీజన్ వ్యాధులకు నిలయంగా మారుతున్నాయి. అయితే గ్రామాలలో కనీసం శుక్రవారం రోజు ఫ్లైడే ఫ్రైడే కార్యక్రమం పురస్కరించుకొని బ్లీచింగ్ చల్లిన దాఖలు కూడా కనబడడం లేదు. ఇంటింటికి వెళ్లి తొట్టిలో ఇళ్ల సమీపాన నిలువ ఉన్న నీటిని తొలగించడం దోమలు లార్వా క్రిములు ఉత్పత్తి కాకుండా నిర్మూలించడం అలాంటి వాటిపై కూడా అవగాహన ఇచ్చిన దాఖలు కూడా కనబడడం లేదు.కొన్ని గ్రామాలలో.ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన సిబ్బంది ఏదో ఒక మురికి గుంట వద్ద నిలబడి బ్లీచింగ్ చల్లినట్టు ఫోటోలు తీసి సంబంధిత అధికారులకు పెడుతూ ఉన్నారుతప్ప, గ్రామంలోకి వెళ్లి వీధి వీధి తిరిగి మురుకి నీటిని నిలువ ఉన్నట్టు నీటిని తొలగించడం ఆ ప్రదేశంలో క్లోరినేషన్ చేయడం వాటి మీద గ్రామ ప్రజలకు అవగాహన కలిగించడం అలాంటి కార్యక్రమాలు నిర్వహించిలేదు అంటూ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.రాత్రి అయితే దోమలతో పలు ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్తులు తెలిపారు.తనీయాలి కమ్మ కండ్రిగలో ఇప్పటివరకు మా గ్రామంలో క్లోరినేషన్ చేసిన దాకాలేదు. గ్రామంలో ప్రతి ఒక్కరికి జలుబు దగ్గు.జ్వరాల లాంటివి సోకి ఉన్నాయని.ఆ గ్రామ ప్రజలు తెలిపారు సంబంధిత అధికారులు స్పందించి మా గ్రామంలో పేరుకుపోయిన పారిశుధ్యాన్ని తొలగించి ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ధర్మవరం పట్టు కేవలం ఒక వస్త్రం కాదు అది నేతన్నల నైపుణ్యం":మంత్రి సత్య కుమార్"





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం** :ధర్మవరం పట్టు కేవలం వస్త్రం కాదు, నేతన్నల నైపుణ్యం అంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అయన శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ధర్మవరం కదిరి గేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని చేనేత సోదరులు, నేతన్నలు,నేతమ్మలను ఘనంగా అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ.ధర్మవరం పట్టు కేవలం ఒక వస్త్రం కాదు,అది నేతన్నల నైపుణ్యం,శ్రమ, సృజనాత్మకతకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా "ధర్మవరం సిల్క్"కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ప్రతి చేనేత కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,చేనేత మన సంస్కృతికి, స్వదేశీ భావనకు,గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా నిలుస్తోందని మంత్రి అన్నారు.చేనేత కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్రవ్యాప్తంగా 85,000 మంది చేనేత కార్మికులకు నెలకు రూ 4,000 పెన్షన్, 72,000 మంది నేతన్నలకు"నేతన్న నేస్తం"ద్వారా రూ 25,000 ఆర్థిక సహాయం,చేతి మగ్గాలకు 200 యూనిట్లు,పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.ధర్మవరంలో రూ 40 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు ద్వారా సుమారు 11,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని,అలాగే వీవర్స్ సర్వీస్ సెంటర్,సిల్క్ యార్న్ డిపో ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. "ధర్మవరం సిల్క్"ను అంతర్జాతీయ బ్రాండ్‌గా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు చేనేత కార్మికులు తదితరులు ఉన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** సూళ్లూరుపేట నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు.ప్రజలు ఏ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.శుక్రవారం సూళ్లూరుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని సివిఏపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే 45 అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 45 అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపడమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం :** ధర్మవరం పట్టణం సుందరయ్య నగర్‌లోని శ్రీ గణేష్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంస్కృతి సేవా సమితి సహకారంతో,ఎకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వాహిని,విద్యా వికాసం అనే రెండు కార్యక్రమాలను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...విద్యావాహినిలో 30 పంచాయతీలను దత్తత తీసుకుని దాంట్లో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు ఎక్స్ ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, క్రీడల పట్ల ఉత్సాహం కలిగించడం.అలాగే నెలవారీగా క్విజ్ పోటీలు వంటివి నిర్వహించి వాళ్ళలో క్రియేటివిటీని పెంచి ఇతర విషయాల మీద కూడా దృష్టి పెట్టేలా చేసి కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెంచేలాగా చేయడం.విద్యా వికాసం.ఇది 40 ఉన్నత పాఠశాలల్లో చేపడుతున్న కార్యక్రమం.ఆరు నుంచి 10వ తరగతి దాకా ఉన్న పిల్లలకు తెలుగు,ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ మీద ఆసక్తి పెరిగేలా చేయడం, క్రియేటివిటీ పెంచడం,పర్సనల్ లెర్నింగ్ స్కిల్స్ పెంచడం,న్యూమరసి స్కిల్స్ పెంచడం దీంట్లో భాగం. ఇవి పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుంది.
మంచి విద్య భవిష్యత్తుకు పునాది వేస్తుందనే ఆలోచనతో చేస్తున్న కార్యక్రమం ఇది.అన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ అధినేత వంటేరు శ్రీనివాసరెడ్డి విద్యార్థులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాధాన్యతను గురించి అవగాహన కలిగి ఉండాలి...

- "సి డి పి ఓ జ్యోతి కిరణ్"



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం** : పాలిచ్చే తల్లులందరు తల్లిపాల ప్రాధాన్యత, ఉపయోగాలు గురించి అవగాహన కలిగి ఉండాలని సూళ్లూరుపేట ఐ సి డి ఎస్-ప్రాజెక్ట్ అధికారిణి జ్యోతి కిరణ్ తెలియజేశారు. శుక్రవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లంపాడు,కల్లూరు గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు జన్మనిచ్చిన ప్రతి తల్లి ఆరోగ్య పరిరక్షణ,మానసిక పరిపక్వత, శారీరక ఎదుగుదల తో పాటు,వ్యాధి నిరోధక శక్తిగా తల్లిపాలు ఉపయోగ పడతాయని సూచించారు.6 మాసాల వరకు విధిగా బిడ్డకు తల్లిపాలనే పట్టించాలని పేర్కొన్నారు. పాలిచ్చే సమయంలో ప్రతి ఒక్కరూ శారీరక శుభ్రత కలిగి పాలను పట్టించాలని తెలియపరిచారు.ఆరు నెలలు తరువాత కూడా రెండేళ్ల వరకు గర్భధారణ జరగకుండా జన్మనిచ్చిన బిడ్డకు2 ఏళ్ల వరకు పాలను పట్టిస్తూ, అనుబంధ ఆహారం అందించినట్లయితే మైల్ స్టోన్స్ ప్రకారం బిడ్డ దశలవారీగా ఎదుగుదల కు దోహదపడుతుందని వివరించారు.గర్భవతులు, బాలింతలు కేంద్రంలో అందిస్తున్న పోషకాహారాలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంకమ్మ, తల్లంపాడు,కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు,తల్లంపాడు విహెచ్ సి కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల భద్రతకు ప్రాధాన్యత

"ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ"

దొరవారిసత్రం- సూర్య వాస్తవం : నిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తెలియజేశారు.శుక్రవారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు రేడియం జాకెట్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం,భద్రత ఎంతో ముఖ్యమని తెలిపారు.తెల్లవారుజామున,రాత్రి సమయాల్లో విధులు నిర్వహించే కార్మికులకు ఈ రేడియం జాకెట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తూ రేడియం జాకెట్లను స్పాన్సర్ చేసిన"ప్రశాంత్-సూళ్లూరుపేట సంగతులు (ఇంస్టాగ్రామ్ )"వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులుమున్సిపల్ అధికారులు,కూటమి నాయకులుకార్యకర్తలు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## 32 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన"మంత్రి సత్య కుమార్"





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** ధర్మవరం లోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను 32 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఇప్పటి వరకు ధర్మవరంలో 1,024 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.10,34,13,581/-విలువైన సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీల ద్వారా వైద్య సహాయం అందించడం జరిగింది.ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, అత్యవసర సమయంలో భరోసా కల్పించడం మా కూటమి ప్రభుత్వ లక్ష్యం.అన్ని మంత్రి సత్య కుమార్ అన్నారు.ప్రజల ఆరోగ్యం,సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూనే ఉంటాం.అన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు.

## సూర్య వాస్తవం వార్తకు స్పందించిన అధికారులు



**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** మండల పరిధిలోని అక్కరపాకు గ్రామంలో పారిశుద్ధ్య పేరుకుపోయి ఉండడంతో దొరవారిసత్రం సూర్య వాస్తవం రిపోర్టర్ అక్కరపాకులో పడకేసిన పారిశుధ్య అను వార్త శుక్రవారం సూర్య వాస్తవం దినపత్రికలో రావడంతో వెంటనే ఎంపీడీవో గోవర్ధన్ స్పందించి,ఆ గ్రామానికి సంబంధించిన కార్యదర్శికి సమాచారం అందజేశారు దీంతో కార్యదర్శి తరుణ్ సిబ్బందితో వెళ్లి అక్కరపాకు గ్రామ వీధుల్లో ఎక్కడైతే అపరశుభ్రంగా ఉందో నిలవ నీరు ఎక్కడైతే ఉందో అక్కడంతా బ్లీచింగ్ చల్లి క్లోరినేషన్ చేయడం జరిగింది. త్రాగునీటి కొళాయిల వద్ద జలదార గుంతల వద్ద బ్లీచింగ్ చల్లారు,అనంతరం ఇంటింటికి వెళ్లి నీరు నిలవ ఉంటే వచ్చే అనారోగ్య సమస్యల గురించి గ్రామస్తులకు అవగాహన కలిగించారు.వీరితోపాటు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.